తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

పారిస్ ఒలింపిక్స్ 2024
హాకికి ప్రారంభమైన ప్రచారం

పురుషుల మరియు మహిళల పోటీల షెడ్యూల్‌ను విడుదల చేసిన FIH

PARIS 2024 PARIS 2024

2

ములుగు | సంపుటి : 02 | సంచిక : 324 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 9 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## లోకసభ ఎన్నికల నేపథ్యంలో బీజేపి "ఆపరేషన్" ఆకర్ష్

**గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు**

లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించిన బీజేపీ మిగతా చోట్ల బలమైన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టి ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తోంది. ఆ పార్టీలోని కీలక నేతలను టికెట్ ఆశించి భంగపడ్డ వాళ్లను టికెట్ దక్కే ఆస్కారం లేనివాళ్లను తమ వైపు తిప్పుకునే యత్నం చేస్తోంది.

హైదరాబాద్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): తాజాగా శుక్రవారం మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత సీతారాం నాయక్ ఇంటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెళ్లారు. ఇటీవల బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహాక సమావేశంలో సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకే టికెట్ ఉంటుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. దీంతో

మిగతా 2 లో

# పార్లమెంట్ ఎన్నికల జిమ్మిక్కే..

# ఈ వంట గ్యాస్ ధర తగ్గింపు





### వంటగ్యాస్ ధర తగ్గించడంపై ఎన్‌సీపీ నాయకురాలు విమర్శలు

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ రూ.100 కి తగ్గింపు**

**గత 9 ఏళ్లుగా ఎందుకు తగ్గించలేదు : ఎన్‌సీపీ నాయకురాలు సుప్రియా సూలే**

తెలంగాణ బ్యూరో మార్చి 08 (తీన్మార్ న్యూస్) శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్పీజీ సిలిండర్ ధరలను 100 రూపాయలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా తెలియజేశారు. దీని వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని, ముఖ్యంగా నారీ శక్తికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. వంట గ్యాస్‌ను మరింత సరసమైనదిగా

మిగతా 2 లో





## రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో పాతబస్తీ మెట్రో శంకుస్థాపన

**కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా మెట్రో విస్తరణ**

హైదరాబాద్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన పాతబస్తీ మెట్రో శంకుస్థాపన కార్యక్రమం సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం జరిగింది. ఫరూక్ నగర్ బస్ డిపో వద్ద ఆయన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీ

మిగతా 2 లో

## రాష్ట్రంలో పెరగనున్న గ్రూప్-2, 3 ఉద్యోగ ఖాళీల సంఖ్య

మరిన్ని ఖాళీలు చేర్చాలని యోచిస్తోన్న ప్రభుత్వం

ఈ ఏడాది ఏర్పడే ఖాళీల గుర్తింపునకు విభాగాధిపతులకు లేఖ జారీ

పోస్టుల సంఖ్యలో మార్పులు చేర్పులకు అవకాశాలున్నట్లు భావిస్తున్న కమిషన్, ప్రభుత్వం

2

## తెలుగు రాష్ట్రాల్లో పరుగులు పెట్టనున్న మరో 2 వందేభారత్ రైళ్లు

**విశాఖ - భువనేశ్వర్ కు అందుబాటులోకి రానున్న వందేభారత్ రైలు**

**ఈ నెల 12న రైళ్లను ప్రారంభించనున్న ప్రధాని మోదీ**



తెలంగాణ బ్యూరో, మార్చి 08 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో మరో 2 వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 12న కొత్తగా 10 వందే భారత్ రైళ్లను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించనుండగా 2 రైళ్లు ఏపీ, తెలంగాణలో నడపనున్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ - విశాఖకు ఓ వందేభారత్ ట్రైన్ నడుస్తుండగా ఇది ఉదయం విశాఖ నుంచి బయలుదేరి మధ్యాహ్నం సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 11 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. అయితే, రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఈ రూట్‌లో

మిగతా 2 లో



## మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది

జీవో-3 తో ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం

ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత ధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2 లో..

## పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిన కాంగ్రెస్

**అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ తీవ్ర కసరత్తు**

**రేవంత్ ప్రకటించిన అభ్యర్థిని అధిష్టానం హెల్డ్**

తెలంగాణ బ్యూరో, మార్చి 08 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయబోయే ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసిన ఏఐసీసీ ఎట్టకేలకు శుక్రవారం క్యాండిడేట్ల ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేసింది. దేశవ్యాప్తంగా 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో

మిగతా 2 లో



## పార్టీని వీడే వార్తలపై స్పందించిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**కేటీఆర్ ను కలిసి రూమర్స్ కి చెక్ పెట్టిన మల్లారెడ్డి**



తెలంగాణ బ్యూరో, మార్చి 08 (తీన్మార్ న్యూస్): పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలను తెలంగాణ మాజీ మంత్రి మల్లారెడ్డి ఖండించారు. రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన అనంతరం మల్లారెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను

మిగతా 2 లో



2

## గిరిజనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం

ములుగులో ప్రారంభమైన గిరిజన విశ్వవిద్యాలయ తాత్కాలిక భవనం

రాష్ట్ర ప్రభుత్వం భూమిని బదలాయిస్తే శాశ్వత నిర్మాణాలు చేపడుతాం

ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాఖ్యలు

# పార్లమెంట్ ఎన్నికల జిమ్మిక్కే.. ఈ వంటగ్యాస్ ధర తగ్గింపు




**మొదటి పేజీ తరువాయి**

చేయడం ద్వారా, కుటుంబాల శ్రేయస్సుకు తోడ్పాటు అందించడం మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం కూడా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాన మంత్రి చెప్పారు. మహిళలకు సాధికారత కల్పించేందుకు, వారికి జీవన సౌలభ్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఇది కట్టుబడి ఉందని మోదీ అన్నారు. కాగా.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ వంటగ్యాస్ ధరను వంద రూపాయలు తగ్గించినట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరను తగ్గించడంపై ఎన్‌సీపీ నాయకురాలు సుప్రియా సూలే తీవ్రంగా విమర్శించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే మోదీ ప్రభుత్వం ఇలాంటి జిమ్మిక్కులు చేస్తోంది అని ఆమె ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) సూలే మీడియాతో మాట్లాడుతూ వంట గ్యాస్ ధర తగ్గించడం పట్ల నాకేమీ ఆశ్చర్యం లేదు. ఎన్నికల టైమ్‌ని బట్టే మోడీ గవర్నమెంట్ గ్యాస్ ధర తగ్గించింది. గత 9 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. మరి ఇంతకుముందు గ్యాస్ ధర తగ్గింపుపై ఎందుకు ఆలోచించలేదు. లోక్‌సభ ఎన్నికలపై వచ్చే ఐదారు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కేంద్ర ప్రభుత్వం ధర తగ్గించింది. ఇదంతా రాజకీయం. ఎన్నికల ఎత్తుగడల్లో భాగమే.' అని ఆమె అన్నారు. అంతకుముందు గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ. 430. ఆ ధరతో మోడీ గవర్నమెంట్ ఎందుకు పోల్చడం లేదు? అని ఆమె ప్రశ్నించారు.

## లోకసభ ఎన్నికల నేపథ్యంలో బీజేపి "ఆపరేషన్" ఆకర్ష్

**మొదటి పేజీ తరువాయి**

అప్పటిదాకా క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా కనిపించిన సీతారాం నాయక్ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన సీతారాం నాయక్ 2014 లోక్‌సభ ఎన్నికల్లో అప్పటి కేంద్రమంత్రి బలరాం నాయక్‌ను ఓడించారు. అయితే గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పడంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. ఆ స్థానంలో రెడ్యా నాయక్ తనయ, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే కవిత మాలోత్‌కు బీఆర్ఎస్‌కు టికెట్ ఇవ్వగా ఆమెనెగ్గారు. ఈసారి ఎలాగైనా టికెట్ దక్కుతుందనే ఆశతో ఉన్న సీతారాం నాయక్‌కు అధిష్టానం ప్రకటన తీవ్ర అసంతృప్తి కలిగించింది. దీంతో తమ పార్టీలో చేర్చుకుని సీతారాం నాయక్‌కు ఎంపీ టికెట్ ఆఫర్ చేసే యోచనలో బీజేపీ ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇక గులాబీ జెండా పట్టుకునే నాధుడే లేని రోజుల్లో ఆయన ఖమ్మంలో ఆ పార్టీ తరఫున గెలిచిన ఏకైక వ్యక్తి జలగం వెంకటరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐదవ ముఖ్యమంత్రి అయిన జలగం వెంగళరావు తనయుడే ఈయన. అయితే కాలక్రమేణ రాజకీయాలు ఆయన్ని బీఆర్ఎస్‌కు దూరం చేశాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మరో పార్టీ తరఫున పోటీ చేసినా రెండో స్థానానికే పరిమితం అయ్యారాయన. దీంతో ఆయన్ని బీజేపీలోకి తీసుకుని ఖమ్మం ఎంపీ టికెట్ ఆఫర్ చేయాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ నేత, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి జలగంను కలిసి బీజేపీలోకి ఆహ్వానించగా ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వీళ్లతోపాటు మరికొందరు బీఆర్ఎస్ నేతలతోనూ బీజేపీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

## రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో పాతబస్తీ మెట్రో శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి**

అసదుద్దీన్ తదితరులు ఉన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రోను పొడగించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా ఈ రైలుమార్గంలో 5 మెట్రో స్టేషన్లు ఉంటాయి. దీనికి రూ.2 వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిర్మాణం పూర్తయితే సికింద్రాబాద్ నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా పాతబస్తీకి ప్రయాణం చేయొచ్చు. సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్ గంజ్, ఫలక్ నుమా మెట్రో స్టేషన్లు ఉంటాయి. మత పరమైన నిర్మాణాలకు ఆటంకాలు సృష్టించకుండా మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన నిధుల్లో రూ.వెయ్యి కోట్లు స్థల సేకరణకే వెళ్తాయని అధికారులు చెబుతున్నారు. ఓల్డ్ సిటీ మెట్రో అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలు తీరడంతోపాటు పాతబస్తీ మరింత అభివృద్ధి దిశలో దూసుకుపోనుంది.

## మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహారిస్తుంది

హైదరాబాద్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం వ్యవహారిస్తున్నదని ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జీవో-3 తీసుకువచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కాగా, ఎమ్మెల్సీ కవిత శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో-3 రద్దు డిమాండ్ చేయాలని ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాజ్యాంగం వచ్చిన తర్వాత మహిళల కోసం అనేక చట్టాలు చేసుకుంటూపోతున్నాం. మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉన్నాయి. తెలంగాణ వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నాం. ప్రతీ యూనివర్సిటీలో మహిళల సంఖ్య పెరిగింది. పోటీ పరీక్షల్లో మహిళలే టాప్ వస్తున్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లు కావాలనే కేసీఆర్ కోరారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ, జీవో-3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరిగేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వం తెచ్చిన జీవో-3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయి. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ ప్రభుత్వం మారుతోంది. ప్రజలను కలవడంలేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆయనెందుకు ప్రజలకు కనపడటం లేదు. ఆయన ఢిల్లీ నేతలనే మాత్రమే కలుస్తారు. తెలంగాణ ప్రజలను రేవంత్ కలవడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిన కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ నుండి నాలుగు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. జహీరాబాద్-సురేష్ షట్కర్, చేవెళ్ల - సునీత మహేందర్ రెడ్డి, నల్గొండ - కుందూరు రఘువీర్, మహబూబాబాద్ - బలరాం నాయక్ పేర్లను ఏఐసీసీ అనౌన్స్ చేసింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి స్వయంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పేరును ఏఐసీసీ హోల్డ్‌లో పెట్టింది. ఇటీవల కోస్గిలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ స్థానానికి వంశీచంద్ రెడ్డి రును ప్రకటించారు. వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వయంగా సీఎం రేవంత్ ప్రకటించిన అభ్యర్థి పేరును ఫస్ట్ లిస్ట్‌లో అధిష్టానం హోల్డ్‌లో పెట్టడం రాష్ట్ర రాజకీయాల్లోకి హాట్ టాపిక్‌గా మారింది.

## పార్టీని వీడే వార్తలపై స్పందించిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**మొదటి పేజీ తరువాయి**



కలిసి తాను, తన కుమారుడు భద్రారెడ్డి కాంగ్రెస్ లో చేరుతారనే రూమర్స్ కు చెక్ పెట్టారు. మల్కాజ్ గిరి నుంచి లోక్ సభకు పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి స్పష్టం చేశారు. తన అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీల భవనాల కూల్చివేత అంశంపై వేం నరేందర్ రెడ్డిని కలిశానని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తన కుమారుడు సిద్ధంగా ఉన్నారని మల్లారెడ్డి గత నెలలో ప్రకటించారు. అయితే, తనకు పోటీ చేసే ఆలోచన లేదని భద్రారెడ్డి పార్టీ నాయకత్వానికి తెలియజేశారు. హైదరాబాద్ శివార్లలో మర్రి రాజశేఖర్ రెడ్డి నిర్వహిస్తున్న రెండు కళాశాలల ఆవరణలోని కొన్ని నిర్మాణాలను అధికారులు గురువారం కూల్చివేశారు. దుండిగల్ లోని ఏరోనాటికల్ కళాశాల, ఎంఎల్ ఆర్ ఐటీఎం కళాశాలలోని రెండు శాశ్వత భవనాలు, ఆరు తాత్కాలిక షెడ్లను చెరువు స్థలంలో అక్రమంగా నిర్మించారన్న ఆరోపణలతో కూల్చివేశారు. రాజశేఖర్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. డిసెంబర్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మల్లారెడ్డి, ఆయన అల్లుడు కాంగ్రెస్ లో చేరుతారనే ఊహాగానాలు వినిపించాయి. అయితే ఈ ఊహాగానాలను మాజీ మంత్రి ఖండించారు. 2019 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మల్కాజిగిరి నుంచి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డిపై విజయం సాధించారు. పలు విద్యాసంస్థలు, ఆసుపత్రులను నడుపుతున్న మల్లారెడ్డి 2014లో మల్కాజిగిరి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) లో చేరారు. కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి రాజకీయాలపై ప్రభావం చూపారు.

## రాష్ట్రంలో పెరగనున్న గ్రూప్-2, 3 ఉద్యోగ ఖాళీల సంఖ్య

తెలంగాణ బ్యూరో, మార్చి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని నిరుద్యోగులకు ఇది ఒక శుభ వార్త అనే చెప్పాలి. రాష్ట్రంలో గ్రూప్-2, 3 ఉద్యోగ ఖాళీల సంఖ్య పెరగనుంది. గతంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా మరిన్ని ఖాళీలు చేర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. వివిధ విభాగాల వారీగా ప్రస్తుతం ఉన్న, వచ్చే ఏడాదిలోగా ఏర్పడనున్న ఖాళీలను గుర్తించాలని సూచించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెంటనే అందించాలని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఈమేరకు విభాగాధిపతులకు లేఖ రాశారు. ఈ ఏడాదిలో జరగనున్న గ్రూప్-2, 3 పోస్టుల రాతపరీక్షలకు ముందుగానే అదనపు ఖాళీలపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని, పోస్టుల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నట్లు ఉద్యోగార్థులు భావిస్తున్నారు. టీఎస్పీఎస్సీ 2022లో విడుదల చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్లో మొత్తం 783 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు రాతపరీక్షల తేదీలు గతేడాది నుంచి మూడుసార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3లో 1388 పోస్టులకు ఈ ఏడాది నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించేందుకు టీఎస్పీఎస్సీ షెడ్యూలు ఖరారు చేసింది. ప్రస్తుత నోటిఫికేషన్లలోనే ఉద్యోగాల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పరీక్షలు జరిగే వరకు పోస్టుల సంఖ్యలో మార్పులు చేర్పులకు అవకాశాలున్నట్లు కమిషన్, ప్రభుత్వం భావిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎదురయ్యే న్యాయసమస్యలపై సమాలోచనలు జరుపుతున్నాయి. ఈక్రమంలో వచ్చే ఏడాదిలోగా ఏర్పడనున్న ఖాళీలతో పాటు అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తే వచ్చే అదనంగా వచ్చే పోస్టులపైనా కసరత్తు జరుగుతోంది.

## తెలుగు రాష్ట్రాల్లో పరుగులు పెట్టనున్న మరో 2 వందేభారత్ రైళ్లు

**మొదటి పేజీ తరువాయి**

మరో వందేభారత్ రైలును కేటాయించారు. ఈ రైలు ఉదయం సికింద్రాబాద్ లో బయలుదేరి మధ్యాహ్నానికి విశాఖ చేరుకుంటుంది. అలాగే, విశాఖ నుంచి మధ్యాహ్నం బయలుదేరి రాత్రికి సికింద్రాబాద్ చేరకుంటుంది. అలాగే, విశాఖ - భువనేశ్వర్ కు వందేభారత్ రైలును అందుబాటులోకి తీసుకురానున్నారు. భువనేశ్వర్ నుంచి హౌరాకు ఓ రైలు తిరుగుతుండగా, మరో అదనపు రైలును విశాఖ - భువనేశ్వర్ రూట్ లో కేటాయించారు. ఇంకా ఇతర రూట్లలో మరో 8 రైళ్లను ప్రారంభం కానున్నాయి.

- విశాఖ - భువనేశ్వర్ రైలు సమాచారం
- విశాఖ - భువనేశ్వర్ వందేభారత్ రైలును వారానికి ఆరు రోజులు నడపనుండగా సోమవారం మినహాయింపు ఇచ్చారు. 443 కిలోమీటర్ల దూరాన్ని ఆరున్నర గంటల్లోనే చేరుకోవచ్చు.
- ఈ రైలు ప్రతి రోజూ ఉదయం 5:15 గంటలకు భువనేశ్వర్ లో బయలుదేరి విశాఖ రైల్వే స్టేషన్ కు ఉదయం 11 గంటలకు చేరుతుంది. అలాగే, తిరుగు ప్రయాణంలో విశాఖ నుంచి సాయంత్రం 3:45 గంటలకు బయల్దేరి.. భువనేశ్వర్ కు రాత్రి 9:30 గంటలకు చేరుకుంటుంది.
- భువనేశ్వర్ నుంచి విశాఖకు వచ్చే వందేభారత్ రైలు ఖుర్దారోడ్ (ఉదయం 5:33 గంటలకు), బరంపూర్ (ఉదయం 7:05 గంటలకు), ఇచ్ఛాపురం (ఉదయం 7:18 గంటలకు), పలాస (ఉదయం 8:18 గంటలకు), శ్రీకాకుళం రోడ్ (ఉదయం 9:03 గంటలకు), విజయనగరం (ఉదయం 09:48 గంటలకు)స్టేషన్లలో ఆగుతుంది.
- అలాగే, విశాఖ నుంచి భువనేశ్వర్ వెళ్లే వందేభారత్ రైలు విశాఖలో మధ్యాహ్నం 03:45 గంటలకు బయలుదేరి 4:30 గంటలకు విజయనగరం చేరుతుంది. సాయంత్రం 5:28 గంటలకు శ్రీకాకుళం రోడ్, 6:30 గంటలకు పలాస, రాత్రి 7 గంటలకు ఇచ్ఛాపురం, 7:20 గంటలకు బరంపూర్, రాత్రి 8:57 గంటలకు ఖుర్దారోడ్, రాత్రి 9:30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుందని.. ప్రతీ స్టేషన్ లోనూ ఈ రైలు 2 నిమిషాలు ఆగుతుందని అధికారులు తెలిపారు.

ఈ రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు టైం సేవ్ కావడమే కాకుండా ఎక్కువ మంది ప్రయాణించే వీలు కలుగుతుంది. ఈ రైళ్లతో తెలుగు రాష్ట్రాల్లో తిరిగే వందేభారత్ రైళ్ల సంఖ్య నాలుగుకు చేరింది. అయితే, విజయవాడ నుంచి బెంగుళూరు లేదా చెన్నైకు ఓ వందేభారత్ కావాలనే డిమాండ్ ఎప్పటి నుంచో వినిపిస్తుండగా ప్రస్తుతానికి ఎలాంటి ప్రకటన రాలేదు. మరోవైపు, సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే వందేభారత్ రైలును శుక్రవారం సాంకేతిక కారణాలతో రద్దు చేశారు. అయితే, దీనికి ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ రైలు వందేభారత్ ఆగే స్టేషన్లలోనే ఆగుతుందని తెలిపారు.

## దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్న 740 ఏకలవ్య మోడల్ పాఠశాలలు

న్యూ ఢిల్లీ, మార్చి 08 (తీన్మార్ న్యూస్): 2025-26 నాటికి దేశవ్యాప్తంగా 740 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను అందుబాటులోకి తెస్తామని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ముండా మాట్లాడుతూ, వీటిలో 401 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. ఈ పాఠశాలలకు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని, త్వరలో మరో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. సెమీకండక్టర్ రంగంలో షెడ్యూల్డ్ తెగ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌తో కలిసి పని చేసిందని ముండా చెప్పారు.

## వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో పర్యటించిన మంత్రి కొండా సురేఖ

**మహిళా దినోత్సవం సందర్భంగా స్టాఫ్ నర్స్‌లకు టోపీలు అందజేత**

**ఎంజీఎం ఆసుపత్రిని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతాం**



వరంగల్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం పర్యటించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంజీఎం ఆసుపత్రిలో నూతనంగా ఉద్యోగంలో చేరిన స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని అన్నారు. కొంతమందికి వేతనాలు అందక ఇబ్బందులకు గురయ్యారని 10 సంవత్సరాల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టిందన్నారు. ఆస్పత్రి పేరుతో భవనాలు నిర్మించి ఎంజీఎంకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. అప్పు తెచ్చి డబ్బు వృధా చేశారని విమర్శించారు. ఎవరైన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రిని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## గిరిజనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది

ములుగు, మార్చి 08 (తీన్మార్ న్యూస్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డ అన్నారు. శుక్రవారం ములుగులో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ తాత్కాలిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపీ మాలోతు కవిత పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగులో గిరిజన వర్సిటీ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గిరిజనులకు పూర్తిగా అన్యాయం చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా వర్సిటీకి భూమి ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం జాప్యం చేసిందంటూ మండిపడ్డారు. కొత్త ప్రభుత్వమైనా యూనివర్సిటీకి కనీసం 50 ఎకరాలైన కేటాయించాలని కోరారు. గిరిజన వర్సిటీ, రిజర్వేషన్ల పెంపునకు సీతారాం నాయక్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా రూ.60 కోట్లతో రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే వర్సిటీ గిరిజనుల జీవితాల్లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని బదలాయిస్తే శాశ్వత నిర్మాణాలు చేపడుతామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

## పారిస్ ఒలింపిక్స్ 2024 హాకికి ప్రారంభమైన ప్రచారం

న్యూ ఢిల్లీ, మార్చి 08 (తీన్మార్ న్యూస్): భారత పురుషుల హాకీ జట్టు జూలై 27న న్యూజిలాండ్‌తో పారిస్ ఒలింపిక్స్ 2024 ప్రచారం ప్రారంభమైంది. హాకీలో, పారిస్ ఒలింపిక్స్ 2024లో పురుషుల మరియు మహిళల పోటీల షెడ్యూల్‌ను %ఖీ×ఎ% శుక్రవారం విడుదల చేసింది. భారత పురుషుల జట్టు న్యూజిలాండ్‌తో జూలై 27న గ్రూప్ %దీ% పోరులో తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. తదనంతరం, వారు జూలై 29న అర్జెంటీనాతో, జూలై 30న ఐర్లాండ్‌తో, ఆగస్టు 1న ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్స్ బెల్జియంతో తలపడతారు మరియు ఆగస్టు 2వ తేదీన ఆస్ట్రేలియాతో గ్రూప్ దశ మ్యాచ్‌లను ముగించారు. ఆగస్టు 4న ప్లేఆఫ్‌లు ప్రారంభం కానున్నాయి, పురుషుల మెడల్ మ్యాచ్‌లు ఆగస్టు 8న జరగనున్నాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## పౌరుల హక్కుల పత్రం

భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్న అఖండ భారతావని పరిపాలన ప్రజాహిత గ్రంథం భారత రాజ్యాంగం. ఇది చారిత్రకంగా మానవ నిర్మిత అడ్డుగోడలై కుల, మత, భాష, ప్రాంతం భేదాలను కూకటివేళ్ల తో పెకలించినది. స్వేచ్ఛా, సమానత్వం, సోదర భావం అనే గొప్ప విలువలను ప్రసాదించిన భారత దేశపు అత్యున్నత చట్టం భారత రాజ్యాంగం. ఈ పరిపాలన గ్రంథ రూపశిల్పి, ప్రపంచ మేధావిగా పిలవబడుతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. ఈయన 1946లో భారత రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా వ్యవహరించారు. దాదాపు 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అట్టడుగు వర్గాల ప్రజల ఆత్మఘోషకు విముక్తి కల్పిస్తూ, ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా పౌరులందరికీ రాజకీయ భాగస్వామ్యాన్ని కల్పించారు. పటిష్టమైన వ్యవస్థల సమాహారంతో అక్షర రూపం దాల్చిన 'భారత రాజ్యాంగం' 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాల పరిమితితో పూర్తి చేసిన అతిపెద్ద గ్రంథం. తద్వారా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా ప్రకటించుకొని 1950 జనవరి 26న అమల్లోకి తేవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి ప్రతి ఏటా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఈ రోజు రాజ్యాంగం గురించి తెలిసిన అనుభవజ్ఞులచే ఉపన్యాసాలు, వ్యాసరచన తదితర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షత వహించిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ చేసిన నిర్విరామ ప్రయత్నాల వల్లే భారత రాజ్యాంగం మనకు వరప్రసాదమైంది. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన రాజ్యాంగం సంపూర్ణ ఆమోదం పొందింది. అందువల్లనే ఏడు దశాబ్దాల తర్వాత కూడా అది ఒక పవిత్రమైన పత్రంలా నిలిచి ఉంది. ప్రత్యేకించి రాజ్యాంగాల జీవితకాలం తరచుగా తక్కువగా ఉంటున్న, కొత్తగా విముక్తి పొంది అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో భారత రాజ్యాంగం సాధించిన విజయం సామాన్యమైంది కాదు. భారత రాజ్యాంగం ఎల్లప్పుడూ పౌరులందరి ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడింది. దేశంలో రాజ్యాంగ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో ప్రభుత్వ అంగాలన్నీ దశాబ్దాలుగా దోహదం చేస్తున్నాయి. దీని కారణంగానే మన దేశం ఆకలి, నిరక్షరాస్యత, దారిద్ర్యం, వెనుకబాటుతనం వంటి వాటిని నిర్మూలించి, సమగ్ర అభివృద్ధి, జవాబుదారీతనం, పారదర్శకత వైపు ప్రయాణం సాగిస్తున్నాము. అయినప్పటికీ 75 వసంతాల స్వతంత్ర భారత దేశంలో నేటికీ ప్రపంచ ఆకలి సూచీలో 111వ స్థానం, మానవ అభివృద్ధి సూచీలో 132వ స్థానంలో నిలవడం శోచనీయం. ఈ సమయంలో మన అభివృద్ధి వ్యూహాలు ఎటువైపు వెళుతున్నాయని ఒకసారి ప్రశ్నించుకోవాల్సిన సమయం ఇది. రాజ్యాంగాన్ని ఎంత చక్కగా, వివరంగా రాసుకున్నప్పటికీసంస్థలు, ప్రజలతో అది సంకేతాత్మక బంధాన్ని నెలకొల్పుకోవడంలో విఫలమైతే అలాంటి రాజ్యాంగానికి అర్థమే లేదని మన రాజ్యాంగ నిర్మాతలు చక్కగా గుర్తించారు. ఈ క్రమంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని, రాజకీయ సుస్థిరతను దేశం సాధించగలుగుతోంది.తమ బాధ్యతలను తెలుసుకుని మెలిగే అవకాశం ఉందని, ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజల పక్షాన నిలబడే ఈ గ్రంథాన్ని దేశంలో ప్రతి పౌరుడికీ భారత ప్రభుత్వం అందించి దీనిపై అవగాహన కలిగించాలి. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన రాజ్యాంగం సంపూర్ణ ఆమోదం పొందింది. పౌరులకు హక్కులను కల్పించి, బాధ్యతలను తెలియడం వల్లనే ఇది సాధ్యమైంది. అందువల్లనే ఏడు దశాబ్దాల తర్వాత కూడా అది ఒక పవిత్రమైన అధికారిక పత్రంగా మన ముందు నిలిచి ఉంది. అందుకే తరం తర్వాత తరంలో రాజ్యాంగానికి ఆమోదనీయత పెరుగుతూనే వస్తోంది. ప్రపంచ దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే మన దేశ రాజ్యాంగం విశ్వసనీయత మరింత పెరుగుతుంది ఒక్క మాటలో చెప్పాలంటే స్వావలంబనను, సమానతను, దేశ పౌరులందరికీ నాణ్యమైన జీవితాన్ని అందిస్తూ, ఆధునిక సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దడానికి భారత రాజ్యాంగమే దోహదం చేస్తుంది. రాజ్యాంగం అంటే ప్రకరణాలు, నిబంధనల సమాహారం మాత్రమే కాదు. భారత రాజ్యాంగపు జాతి ప్రాథమిక విలువలకు, నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. అదే సమయంలో వేగంగా మారిపోతున్న ప్రపంచంలో ప్రజా అవసరాలు, డిమాండ్లకు ప్రతిస్పందించేలా ఎప్పటికప్పుడు మార్చుకోగల సరళమైన నిర్మాణాన్ని కూడా ఇది బలపరుస్తుంది. ఈ సరళత వల్లే పార్లమెంటు ఎప్పటికప్పుడు ప్రజా అవసరాల దృష్ట్యా రాజ్యాంగ సవరణలను చేయగలుగుతోంది. భావి సమాజానికి భవిష్యత్తును చూపే భారత రాజ్యాంగం గురించి బాల్య దశ నుంచి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిక ఇటీవల కర్నాటక ప్రభుత్వం విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక పఠనాన్ని తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించింది. దీంతో విద్యార్థులు తమ బాధ్య తలను తెలుసుకుని మెలిగే అవకాశం ఉందని, ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజల పక్షాన నిలబడే ఈ గ్రంథాన్ని దేశంలో ప్రతి పౌరుడికీ భారత ప్రభుత్వం అందించి దీనిపై అవగాహన కలిగించాలి. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన రాజ్యాంగం సంపూర్ణ ఆమోదం పొందింది. పౌరులకు హక్కులను కల్పించి, బాధ్యతలను తెలియడం వల్లనే ఇది సాధ్యమైంది. అందువల్లనే ఏడు దశాబ్దాల తర్వాత కూడా అది ఒక పవిత్రమైన అధికారిక పత్రంగా మన ముందు నిలిచి ఉంది.

## చట్టాలపై మహిళలకు అవగాహన అవసరం

**- మహిళలకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు కల్పించింది**

**- ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి శిరీష**



ఆత్మకూర్, మార్చి 08(తీన్మార్ న్యూస్): మహిళా రక్షణ చట్టాలపై మహిళలందరికీ పూర్తి అవగాహన అవసరమని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. ఘనంగా మహిళా దినోత్సవం వనపర్తి జిల్లా, ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కేంద్రంలో గల మున్సిపాలిటీ పార్కు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని న్యాయశాఖ ఆధ్వర్యంలో మహిళలపై మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, మహిళలు వాటిని వినియోగించుకుని సమాజంలో నిర్భయంగా తిరగాలన్నారు. మహిళా చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకుని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ దూసుకు పోవాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా ముందున్నడం వల్ల కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. చట్టాలపై అవగాహన ఎంతో అ వసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరికీ చట్టాల గురించి తెలియాలని తెలిపారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు నారాయణ గౌడ్, తిప్పారెడ్డి, జీకే.రాములు, ముక్తేశ్వర్, సిబ్బంది రూప రాణి, విద్యవతి, ఎస్సై నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ...

**- ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ**

**- మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా....**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, మార్చి 08(తీన్మార్ న్యూస్): పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ ...ఆమె చల్లని ఒడిలో మొదలైంది మన జన్మ మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా అని ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలందరికీ ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ప్రతి జీవికి అని సమయంలో అందుబాటులో ఉండలేనని అని ప్రాణులలో అద్భుతమైన అమ్మను సృష్టించి ఇచ్చాడన్నారు. ఆ అమ్మ ఒక అమ్మతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. లోకంతో పాటు మనం అనుకుని ఈ రోజు ఆరోజు అని ఉత్సవాలు చేసుకోవడమేగాని, అసలు ప్రతిరోజూ, ప్రతి గడియ అమ్మ ప్రసాదించిన జీవితమే మనదని, సృష్టే అమే అయినప్పుడు ఇంక అంతా ఆమెదే అవుతుందని అని అన్నారు. అమ్మ ఎన్నో రూపాలలో మన ముందు నిత్యం కనిపిస్తున్నది అన్నారు. అమ్మ బిడ్డకు జన్మనిచ్చి,అక్కగా, చెల్లిగా ఒకరికి భార్యగా చేరి, ఆ ఇంటి కోడలిగా ఒదిగి, వదినగా బంధువుగా కీర్తి పొంది, స్నేహంతో ప్రేమలు పంచి,మరో అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అద్భుతమని అది ఆడజన్మకే సాధ్యం అన్నారు. అన్నింటిలో తానేమీ తక్కువ కాదని నిరూపిస్తూ...వ్యవసాయం నుండి వ్యోమగామి వరకు, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, కళారంగాలకు వేదికగా మారి సమాజాన్ని చంటి పాపగా మార్చి లాలిస్తూ, పాలిస్తున్న అమ్మలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, అమ్మలూ, మీకందరికీ వందనం, అభివందనం మహిళ మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



ఆత్మకూర్, మార్చి 08(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడుతామన్నారు. మహిళలకు అండగా ఉండేలా తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందని అన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా దేశమందరి దృష్టిని ఆకర్షిస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 08(తీన్మార్ న్యూస్): హిందువులు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి అత్యంత భక్తశ్రద్ధలతో ఎక్కువ సంఖ్యలో నిర్వహించుకునే పండుగలో మహాశివరాత్రి ఒకటి. మహాశివరాత్రి సందర్భంగా వనపర్తి జిల్లా పెద్దమందాడి మండలం, అల్వాల్ గ్రామంలో ఉదయం నుండే భక్తులు దేవాలయానికి వచ్చి మహాశివునికి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొదట గణపతి పూజ నిర్వహించి శివుడికి రుద్రభిషేకం చేసి, అనంతరం భక్తులు కలిసి పుట్ట మన్ను తీసుకొచ్చి అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. గ్రామంలో ఒక పండగల ప్రజలందరూ పాల్గొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు పండాలని ఆ దేవదేవుని శివుని కోరుకున్నారు.

## మూఢనమ్మకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

**- సైబర్ నేరాల పట్ల జాగ్రత్త ఉండాలి**

**- ఎవరైనా అనుమానితులుగా కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలి: ఎస్సై భువనేశ్వర్**



మిరుదొడ్డి: మూఢనమ్మకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బొంపల్లి ఎస్సై భువనేశ్వర్ అన్నారు. పోలీస్ కళాబృందంతో చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మొద్దని అన్నారు. మంత్రాలు తంత్రాలు అనే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో టెక్నాలజీ ప్రపంచం ఎంతగానో వచ్చింది అని తెలిపారు. ప్రజలు అపోవాలతో చిన్న చిన్న తగాదాలు తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు గంజాయి వంటివి తీసుకున్నతో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో చిన్న పిల్లను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగ్ వచ్చాయని సోషల్ మీడియాలో పుకార్లు చేస్తున్నారని అన్నారు. ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘవిద్రోహ శక్తులపై ప్రతిష్టంగా పోలీస్ శాఖ నిగా వేసిందని తెలిపారు ఎవరైనా గుర్తుతెలియని వారు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు మరియు ఈటీవీ వివరాలు అడుగుతే నమ్మి వారికి ఎలాంటి ఊటీపీలు వంటివి చెప్పవద్దని తెలిపారు. ఫోన్లో వాట్సప్ ద్వారా లింకు వస్తే వాటిని ఓపెన్ చేయవద్దని తెలిపారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా వారిని ఇబ్బంది పెడితే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఆత్మకూర్, మార్చి 08(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు బస్ స్టాప్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్టీసీ కండక్టర్ జ్యోతి, ఇండియన్ రెడ్ క్రాస్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్, ఆర్టీసీ కార్గో నరసింహులు, మైహిముద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గుట్ట పై బ్రహ్మోత్సవాలు ప్రారంభం



రామన్నపేట, మార్చి 08(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రావణ నక్షత్ర యుక్త కుంభ లగ్న శుభముహూర్తాన ధనలక్ష్మి యమ్ నర్సింహా దంపతులు సహకారం తో యంత్రస్థాపన మహానంది ప్రతిష్ట దృష్ట కుంభము అష్టదిక్పాల బలిహార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణపతి పూజ సస్తివాచన బ్రహ్మోత్సవ ప్రారంభ ధజరోహణ రుద్రాభిషేకంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి భక్తులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## యువకులు మత్తుకు బానిసలవొద్దు



**- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్**

**- మెడికల్ డిస్ట్రిబ్యూటర్లపై దాడులు**

**- దగ్గు సిరపు టాబ్లెట్స్ స్వాధీనం**

కోదాడరూరల్: గంజాయి, సిరప్ మత్తు పదార్థాలకు అలవాటు పడి యువకులు జీవితాలు నాశనం చేసుకోవద్దని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ అన్నారు. టాసెక్స్ సిరప్, నైట్రవేట్ 10 ఎంజి టాబ్లెట్ అనే డ్రగ్స్‌ను యువకులకు సరఫరాపై నమ్మదగిన సమాచారంతో గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ల సమక్షంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సూర్యాపేట జిల్లా మట్టంపల్లిలోని న్యూ దుర్గాభవాని మెడికల్ షాప్‌పై దాడులు నిర్వహించారు. షాప్ యజమాని రమావత్ రవీందర్ ఇంట్లో టాసెక్స్ సిరప్, నైట్రవేట్ 10ఎంజి టాబ్లెట్స్ 10 షీట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారికి సప్లై చేసిన కోదాడలోని శ్రీ వెంకట సాయి సర్జికల్ అండ్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్ అండ్ సాయి దుర్గ ఫార్మా డిస్ట్రిబ్యూషన్‌పైనా దాడులు చేశారు. అమ్మకాల వివరాలు సేకరించి దానికి సంబంధించిన పూర్తి సమాచారం సమర్పించాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

## శ్రీరాంసాగర్ ముగ్గురు యువకులు గల్లంతు



నిజామాబాద్ : పండుగపూట నిజామాబాద్‌జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శ్రీరాంసాగర్ జలాశయంలో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఈ విషాదకర సంఘటన మెండోర మండలంలోని ఎస్సారెస్పీ లక్ష్మీ కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. గమనించిన స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. స్థానికులు, అధికారులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన యువకులు సాయినాథ్, లోకేష్, మున్నాను జక్రాన్‌పల్లి మండలం గున్యా తండా వాసులుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సోమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన న్యూ లీఫ్ లైఫ్ స్పేసేస్ పల్లవ మార్కెటింగ్ అధినేత

**- వనజ కుటుంబ సభ్యులు**



ఆలేరు, మార్చి 08(తీన్మార్ న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొలనుపాక స్వయంభూ సోమేశ్వరాలయాన్ని న్యూ లీఫ్ లైఫ్ స్పేసెస్ పల్లవ యాజమాన్యం ఇరుకులపాటి వనజ కుటుంబ సభ్యులు స్వయంభు సోమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని శ్రీ కుశంగల మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుపాటి శ్రీరామ్, కొండబాల స్వాతి, బొబ్బ విజయలక్ష్మి, తాతినేని అశ్విని, తదితరులు ఉన్నారు

# ఉద్యోగికి మల్కాజిగిరి ఎమ్మెల్యే ధమ్కీ.. కేసు నమోదు



హైదరాబాద్ : హైదరాబాద్ అల్వాల్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి ఉద్యోగులను రానీయకుండా, డిప్యూటీ కమిషనర్‌ను బెదిరించినందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అతని మద్దతుదారులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హల్చల్ చేశారు. అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించేందుకు ప్రయత్నించారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు కార్యాలయానికి వచ్చి ప్రధాన తలుపులు మూసివేసి ఉద్యోగులను లోపలికి రానీయకుండా అడ్డుకున్నారని అల్వాల్ జీహెచ్ఎంసీ కార్యాలయ డిప్యూటీ కమిషనర్ వి.శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశారు. సుమారు గంటపాటు వారు ఆయనను, ఆయన కార్యాలయ ఉద్యోగులను లోపలికి రానీయకుండా అడ్డుకోవడంతో.. కారు దిగి ఎమ్మెల్యే వద్దకు రిప్రజెంటేషన లెటర్ తీసుకోవడానికి వచ్చారు. "ఏం డీసీ గారూ, ఎక్కువ చేస్తున్నారూ, నా సంగతి తెలుసా, నీ అంతు చూస్తా, నేనేంటో చూపిస్తా" అని ఎమ్మెల్యే తమను బెదిరించారని ఫిర్యాదులో తెలిపారు అధికారులు.

ఇదే సమయంలో ఎమ్మెల్యే అనుచరులు రమేశ్, పరమేశ్వయ డీసీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రతీకారం తీర్చుకోవాలని బెదిరించారు. ఫిర్యాదు ఆధారంగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై ఐపీసీ సెక్షన్ 149, 186, 189, 341, 506, 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎంఎల్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు బల్దియా అధికారులు. MLRIT ఇంజినీరింగ్ కళాశాలలో చిన దామర చెరువును ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేపట్టారు.

# ఐఎంజీ భూముల కేటాయింపు రద్దు కరెక్టే

**17 ఏండ్ల నాటి భూవివాదంపై హైకోర్టు తీర్పు**



హైదరాబాద్ : ఐఎంజీ అకాడమీస్ భారత్ ప్రయివేట్ లిమిటెడ్(ఐఎంజీబీపీఎల్) కంపెనీకి అపధ్ధర్మంగా కొనసాగుతున్న నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం భారీ ఎత్తున భూముల కేటాయింపులను ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన విషయం విదితమే. ఈ వివాదంపై హైకోర్టు 17 ఏండ్ల తర్వాత గురువారం తీర్పు చెప్పింది. హైటెక్ సిటీకి సమీపంలోని మామిడిపల్లి, సెంట్రల్ యూనివర్సిటీ, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో ఏకంగా 856 ఎకరాలతో పాటు పలు స్పోర్ట్స్ స్టేడియాలను ఆ కంపెనీకి కట్టబెడుతూ చేసిన ఎంఓయూను వైఎస్ సీఎం అయ్యాక రద్దు చేశారు. 2003లో నారా చంద్రబాబు ప్రభుత్వ చర్యను రద్దు చేస్తూ 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసేందుకు ప్రత్యేకంగా చట్టం తెచ్చింది. ఒక్కరి కోసం చట్టం చేయడాన్ని ఆ కంపెనీ సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఆ కంపెనీకి ఏర్పాటైన వారం రోజులోపే వందల ఎకరాలు, నిర్వహణ ఖర్చులు, బిల్లుల మాఫీ లాంటివి ఇవ్వడాన్ని తప్పు పట్టింది. పిటిషనర్(ఐఎంజీ భారత్)కి రాజ్యాంగ హక్కులు ఏమీ కలగలేదని చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం 17 ఏండ్ల సుదీర్ఘ విచారణ తర్వాత గురువారం తీర్పు చెప్పింది.

# శివ నామస్మరణతో మార్మోగుతున్న రాజన్న ఆలయం

**- హర హర మహాదేవ శంభో శంకర..!**

**- వేములవాడలో భక్తుల రద్దీ..**

**- ఎప్పటికప్పుడు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ..**

**- అధికారులకు సూచనలు..**



వేములవాడ: హర.. హర.. మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ.. ఓం నమశివాయ.. అంటూ వేములవాడ పట్టణం శివ నామస్మరణతో మార్మోగుతుంది.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వీవీఐపీ, వీఐపీలతో పాటు సాధారణ భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బందితో పాటు పోలీసులు, ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు తగిన సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా వేములవాడ ఎం.ఎల్. ఏ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ ఆవరణలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు.

క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించి, నిర్వాహకులు, వాలంటీర్లను విప్ అభినందించారు.. అనంతరం స్వామి వారిని విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలయ ఆవరణలో పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు చేశారు.

ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు: హైకోర్టు జడ్జి కె సురేందర్ కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ లు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జితోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత, సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి, సుజన వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకోగా, వారిని ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్వామివారిని కరీంనగర్ ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్, జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఏనుగు మనోహర్ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రత: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్: మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ,క్యూ లైనలో ఉన్న భక్తులకు తో మాట్లాడుతూ వారికి ఇబ్బందులు ఉంటే సిబ్బందితో మాట్లాడుతూ సులభంగా దర్శనం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

జాతరకు తరలివచ్చే వందలాది వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

సీసీ కెమెరాల నిఘా నీడలో మహాశివరాత్రి జాతర: శివరాత్రి జాతర సందర్భంగా దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సుమారు 200 సీసీ కెమెరాలు,

పట్టణ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షణ చేస్తూ అవాంతరాలు జరిగిన ప్రదేశాలలో ,ట్రాఫిక్ అంతరాయం ఉన్న ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి సెట్ కమ్యూనికేషన్ద్వారా సూచనలు చేస్తూ ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రచారి, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, పట్టణ సిఐ కరుణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి

**- ఇకపై కాంట్రాక్టు వ్యవస్థ వద్దు : ప్రొఫెసర్ హరగోపాల్**

**- ఓయూలో తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అధ్యాపకుల మహా సదస్సు**



ఓయూ: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. గురువారం ఓయూలో డాక్టర్ ఏ.పరశురామ్ అధ్యక్షతన తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్(యూటీఏసీ-టీఎస్) ఆధ్వర్యంలో మహా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి హరగోపాల్ మాట్లాడుతూ.. అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక మీదట యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ వ్యవస్థనే ఉంచకూడదన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని.. ఇది సామాజిక న్యాయంలో భాగం అన్నారు. విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నెముక లాంటివని చెప్పారు.

ప్రొ.కోదండరామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమస్యను విన్నవించి న్యాయం జరిగేటట్టు చూస్తానని అధ్యాపకులకు హామీనిచ్చారు.

ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల వ్యవస్థ కొనసాగడం దురదృష్టకరమని.. వీళ్లని రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అన్నారు. ప్రొ.రమా మేల్కోటే మాట్లాడుతూ.. ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇది సామాజిక బాధ్యత అన్నారు. ఈ సదస్సులో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.ప్రేమయ్య, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భూమయ్య, చేగుంటి రవికుమార్, కేయూ నుంచి డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ చిర్రా రాజు, టీయూ నుంచి డాక్టర్ వినీత పాండే, డాక్టర్ రవికుమార్, ఎంజీఎం నుంచి డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ తిరుపతి, జేఎన్టీయూ నుంచి డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ సురేష్, జేఎన్ఎఫ్ఏయూ నుంచి డాక్టర్ రామకృష్ణయ్య, డాక్టర్ కాంతారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ నుంచి డాక్టర్ యశ్వంత్, టీయూ నుంచి డాక్టర్ నారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ నాగరాజు, ట్రిబుల్ ఐటీ బాసర నుంచి డాక్టర్ శ్రీశైలం, ఉపేందర్, డాక్టర్ కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సులో తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాంటినెంటల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హైదరాబాద్ : మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంటినెంటల్ ఆస్పత్రిలో ప్రతీ సంవత్సరంలాగే గురువారం వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళా ఎంటర్ ప్రెన్యూర్స్ తో, ఆస్పత్రిలోనే ఒక ఉమెన్ బజార్‌ను ఏర్పాటు చేశారు. ఈ బజార్‌లో మహిళలు సొంతంగా చేపట్టిన బిజినెస్, అందులో వారి ప్రతిభను స్టాల్స్ రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో 27 మంది మహిళలు పాల్గొనగా ఒక్కో బిజినెస్ ఉమెన్‌ది ఒక్కో విజయగాథ.కాంటినెంటల్ ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ గురు ఎన్‌రెడ్డి మాట్లా డుతూ మహిళలు వారనుకున్న గమ్యాన్ని చేరడానికి పోరాడుతున్న తీరు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఇలాంటి వారందరికీ తమ ఆస్పత్రి ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో ఒక ఫైర్ సైడ్ చాట్‌సెషన్ నూ నిర్వహించారు. ఇందులో వి హబ్ సీఈవో దీప్తి రావుల, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ సుతాప పొద్దార్ రారు, బీజేపీ నేషనల్ పాలసీ ఇన్‌చార్జి కరుణ గోపాల్ పాల్గొని ఆస్పత్రి సిబ్బందికి విలువైన సూచనలి చ్చారు. ఈ ఆస్పత్రిలో మార్చి 1 నుంచి రియల్ డైమండ్స్ ఆఫ్ హైదరాబాద్ పేరుతో ఓ కార్యక్రమమూ చేపట్టారు. అనంతరం అత్యుత్త మసేవలందించిన మహిళా ఉద్యోగులు, డాక్టర్లను అవార్డులతోసత్కరించారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**కాలువలకు నీరు విడుదల చేయాలని డిమాండ్**



మంథని: సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు అధికారులు వేడుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని పాత పెట్రోల్ బంకు ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో చేశారు. ఎస్సారెస్పీ డి-83 కాలువ పరిధిలోని కాకర్లపల్లి, రామకృష్ణాపూర్, మైదుపల్లి, సూరయ్యపల్లి, గాజులపల్లి ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో యాసంగి వరి సాగు చేసామని, కీలక దశలో పంటలకు నీరు లేక ఎండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా పొలాలు ఎండిపోయాయని, వెంటనే కాలువ నీరు విడుదల చేస్తే సగం మేరకైనా పంటలైనా చేతికందుతాయని అన్నారు. కాలువ నీళ్లు రావని ముందే చెప్తే యాసంగిలో వరి పంట వేసే వాళ్లం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని సీఐ, ఎస్ఐ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. కానీ, తమకు నీటి విడుదలపై సంబంధిత అధికారులు స్పష్టతిచ్చేవరకు కదిలేది లేదని భీష్మించుకూర్చున్నారు.

సాగునీరు అందించి పంటలు కాపాడకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. దాంతో మంథని ఆర్డీవో హనుమ నాయక్ వచ్చి రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాలువ నీరు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# అరాచక శక్తులకు కేంద్రంగా సందేశ్ ఖలీ ప్రాంతం

**- మమతా, బీజేపీ సృష్టించిన అరాచక గ్యాంగ్ లీడరే షాజహాన్**

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పర్గణ జిల్లాలో సందేశ్ ఖలీ ప్రాంతం అరాచక శక్తులకు కేంద్రంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. సందేశ్ ఖలీ ప్రాంతంలో అరాచకాలకు గురైన గిరిజన ప్రజలకు వ్యకాస అండగా ఉంటుందని తెలిపారు. సందేశ్ ఖలీ బాధితులను విచారించి వారి బాధలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించేందుకు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం బృందంలో వెంకట్‌తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు తుషార్ ఘోష్, అమియా పాత్ర తదితరులు ఉన్నారు. ఈ బృందం ముందు బాధితులు తమ గోడు వెల్ల బోసుకున్నారు. 2011 నుండి సందేశ్ ఖలీ ప్రాంతం లో నిరుపేద గిరిజనులు ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతం లోని ఐదు పంచాయతీలను 2011 నాటికి లెఫ్ట్ ఫ్రంట్ గెలిచిందని, తృణమూల్ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత కనీసం నామినేషన్ వేసే అవ కాశం కూడా లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న దని అన్నారు. ఈ అరాచక గుంపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాజీ శాసనసభ్యులు, గిరిజన ప్రజల నేత నిరాపత్ సర్దార్‌కు, వారి బృందానికి అభినంద నలు తెలియజేసే కార్యక్రమాన్ని వ్యకాస బుధవారం కలకత్తాలో నిర్వహించింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మమతా బెనర్జీ, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వాలు సృష్టించిన అరాచక గ్యాంగులు బెంగాల్ రాష్ట్రమంతటా అకత్యాలకు తెగ బడుతున్నారని అన్నారు. గత వామపక్ష ప్రభుత్వం పేదలకు భూములు పంచి వారి జీవితాలకు, భవిష్య త్తుకు భద్రతను కల్పించగా, మమత అధికారంలోకి రాగానే అరాచక శక్తుల చేతుల్లోకి అధికారం చేరిందని, కేంద్రంలోని బీజేపీ అండదండలతో విచ్చలవిడి భూ ఆక్రమణలు, కబ్జాలకు టీఎంసీ పార్టీ నేతలు తెగబడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కబ్జాలను అడ్డుకున్న వారిపై దాడులు, దౌర్జన్యా లు, హత్యాకాండ సాగించారని, వారి అరాచకాలను ప్రశ్నించిన మహిళలపై అమానుషమైన మానభంగా లు చేశారని ఆయన తెలిపారు. ఇటువంటి అరాచక గుంపును ఆసరా చేసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందే దానికోసం ఇటు తృణమూల్ కాంగ్రెస్, అటు బీజేపీ ప్రభుత్వాలు చట్టాపట్టాలేసుకుని సాగాయని అన్నారు.

ప్రస్తుతం ఎన్నికలు దగ్గర పడుతున్న స్థితిలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం బీజేపీ, టీఎంసీ ఒకదానిపై ఒకటి దుమ్మెత్తి పోసుకుంటు న్నాయని అన్నారు. రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ అరాచకాలకు పాల్పడుతున్న షేక్ షాజహాన్‌ను నిలువరించేందుకు కానీ, అరెస్టు చేసే దానికి కానీ ఎటువంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టులు తీవ్రంగా మందలించి, హెచ్చరించిన తర్వాత మాత్రమే ఆ నిందితున్ని అరెస్ట్ చేయటం, కేసును సీబీఐకి అప్పగించడం జరిగిందని తెలిపారు. దోషులను అరెస్టు చేయడం చేతగాని ప్రభుత్వం వారి దౌర్జన్యాలను అడ్డుకుంటున్న గిరిజన నేత, మాజీ శాసనసభ్యులు నిరాఫర్ సర్దారుపై భౌతిక దాడులు చేసి అక్రమంగా అరెస్టు చేసి బెయిల్ కూడా రాకుండా అమానుషంగా 20 రోజులు పాటు జైల్లో నిర్బంధించిందని అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ సుప్రీంకోర్టు టీఎంసీ ప్రభుత్వానికి చివాట్లు పెట్టిన తర్వాతే నీరా సర్దార్ని విడుదల చేయడం, అరాచక గ్యాంగ్ లీడర్ షాజహాన్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.

సందేశ్ ఖలీలో జరుగుతున్న ఈ అరాచకాలను ఎదుర్కొం టున్న పేదలను ఆసరా చేసుకుని, అల్లర్లను మరింత పెంచి బెంగా ల్లో హిందూమత ఉన్మాదాన్ని రగిలిం చేందుకు బీజేపీ కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతున్నదని అన్నారు. బీజేపీ ఉన్మాద చర్యలను బెంగాల్ ప్రజలు హర్షించరని, కచ్చితంగా తిప్పి కొడతారని ఆయన అన్నారు. బెంగాల్ ప్రజలు ప్రజాస్వామిక వాదులని, బీజేపీ తృణ మూల్ అరాచకాలు ఎదురొడ్డి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వాతావరణం కోసం పోరాడుతున్న బాధితులకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతంగా రాష్ట్రవ్యాప్త ప్రచారం చేయబోతున్నదని అన్నా రు. 25 లక్షల మంది ప్రజలను కలవాలని, గ్రామ గ్రామాన జనరల్ బాడీ సమావేశాలు జరపాలని, బాధితులకు అండగా ప్రజాతంత్ర వాదులందరిని సమీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# ఇక రూ.503కే వంటగ్యాస్ సిలిండర్..



దిల్లీ: మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ గుడ్‌న్యూస్ చెప్పారు. గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. తద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. తాజా తగ్గింపుతో దేశ రాజధాని దిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803కి చేరనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈరోజు అర్ధరాత్రి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని తెలిపాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. అంతర్జాతీయ ధరలు దిగొచ్చిన నేపథ్యంలోనే దేశీయంగా తగ్గింపు సాధ్యమైందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పెట్రోల్, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులేదు. గత 23 నెలలుగా అవి స్థిరంగా కొనసాగుతున్నాయి.
"ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా మా ప్రభుత్వం ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.100 తగ్గించాలని నిర్ణయించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా 'నారీశక్తి'కి ప్రయోజనం చేకూరుతుంది" అని ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. గత ఆరు నెలల్లో వంట గ్యాస్ ధరను తగ్గించడం ఇది రెండోసారి. గతేడాది ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక్కో సిలిండర్‌పై కేంద్రం రూ.200 కుదించింది. దీంతో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.1,103 నుంచి రూ.903కు దిగొచ్చింది. తాజాగా మరో రూ.100 తగ్గించటంతో అది రూ.803కు చేరింది.
"దిల్లీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రూ.300 రాయితీ పొందుతున్న వారికి సిలిండర్ రూ.503కే లభించనుంది. మిగతావారు దీన్ని రూ.803కు పొందొచ్చు" అని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. మరోవైపు ప్రధాని అధ్యక్షతన గురువారం భేటీ అయిన కేంద్ర క్యాబినెట్.. ఉజ్వల రాయితీని 2025 మార్చి వరకు పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. 2023 అక్టోబర్‌లోనే ప్రభుత్వం ఈ సబ్సిడీని రూ.200 నుంచి రూ.300కు పెంచింది.
ఏప్రిల్-మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గతకొన్నేళ్లలో గణనీయంగా పెరిగిన గ్యాస్ ధరలు ఎన్నికల ప్రచారంలో కీలకాంశంగా మారనున్నాయి. 2021 జులై నుంచి 2023 ఆగస్టు మధ్య 14.2 కిలోల సిలిండర్ ధర రూ.294 పెరిగింది. ప్రతిపక్ష కాంగ్రెస్.. అధికార పార్టీపై విమర్శలకు దీన్ని అస్త్రంగా మార్చుకుంది.

# వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర



మెదక్ : మహా శివరాత్రి పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవానీ అలయానికి భక్తులు పోటెత్తారు. ఏడుపాయల జాతర వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం ఏడుపాయల శ్రీ వనదుర్గ అమ్మవారికి ప్రభుత్వం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వారికి వేద పండితులు, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఏడుపాయల జాతరకు ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో అన్ని వసతులు కల్పించామన్నారు.

# విధానపర అంశాలు మరిచి వ్యక్తిగత దూషణలు

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి




హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి విధానపర అంశాలపై మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. పాలమూరు బహిరంగసభలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రేవంత్‌రెడ్డి పాలమూరు బిడ్డకాదనీ, చంద్రబాబు పెంపుడు బిడ్డ అనీ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, టీఆర్ఎస్ నేత నాగేందర్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తన పక్కనున్నవారితో రేవంత్‌కు ముప్పు ఉందనీ, అందుకే కేసీఆర్ పేరు పెట్టి వారిని తిడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన వ్యాఖ్యలను హైకోర్టు, సుప్రీం కోర్టులు సుమోటోగా తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. పాలమూరు మీద ప్రేమ ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మోడీ సభలో జాతీయహొదా కావాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో సర్వం నష్టపోయిన పాలమూరుకు సాగునీళ్లు, ఐదు మెడికల్, ఒక ఫిషరీస్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రాష్ట్రంలో కరెంటు, రవాణా, ట్రాఫిక్ అన్ని రంగాల్లో నిస్తేజం నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఈసారి 55 సీట్లు కూడా వస్తాయో? రావో తెలియదన్నారు. కాంగ్రెస్ చిన్నసైజు ప్రాంతీయ పార్టీ అని విమర్శించారు.
రేవంత్‌రెడ్డికి మోడీ పెద్దన్న అయితే రాహుల్ గాంధీ ఏం అవుతాడు? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలిచ్చి 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పచెప్పినందుకు రేవంత్, కాంగ్రెస్ పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి శత్రువు కేసీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హుందాగా మాట్లాడాలనీ, లేకుంటే జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# రామప్పలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు



హైదరాబాద్ : ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయాన్ని శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు.
ఆలయ అర్చకులు కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పాలంపేటలో ప్రసాద్ పథకంలో మంజూరు చేసిన తీర్థయాత్ర, వారసత్వ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. ములుగు ప్రాంతంలో అనేక పర్యటక ప్రాంతాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. టూరిజం ఎక్కువగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

# పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్, వసతి కల్పించాలి

## డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్



హైదరాబాద్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ, వసతి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రూప్-1,2,3 రాత పరీక్ష తేదీలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించిందని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలైందని అన్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లను ఇచ్చిన ప్పటికీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల అవి రద్దయ్యాయని విమర్శించారు. ఇప్పటికే కొన్నేండ్లుగా నిరుద్యోగులు ఫీజులు కట్టి కోచింగ్ తీసు కుంటున్నా రని చెప్పారు. మరింత కాలం చదవాల్సిన అవసర ముందన్నారు. పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువకు లు కోచింగ్ కోసం ఫీజులు కట్టడానికి, వసతి ఏర్పాటుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి చదువు కుంటున్నార ని అన్నారు. నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చవుతుందన్నారు. ఈ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 15 లక్షల మంది నిరుద్యోగ యువకులు సన్నద్ధమవుతున్నారని వివ రించారు. వారి కోసం ప్రతి నియోజకవర్గంలో ఉచిత కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వసతి కల్పించాల ని కోరారు. ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేయాల నీ, ప్రయివేట్ కోచింగ్ కేంద్రాల ఫీజుల దోపిడిని అరికట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# అనుమతించకున్నా ధర్నా చేస్తాం

- ధైర్యముంటే పర్మిషన్ ఇవ్వాలి
- జీవో 3తో మహిళలకు అన్యాయం
- న్యాయపోరాటం చేసి తీరుతాం
- రేవంత్ సర్కారువి మహిళా వ్యతిరేక నిర్ణయాలు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద భారత జాగృతి ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను నిర్వహించి తీరుతామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 3తో నియామకాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ధర్నాకు అనుమతించాలని మూడు రోజుల క్రితమే పోలీసులను కోరినట్టు ఆమె తెలిపారు. పోలీసుల నుంచి దానిపై ఎలాంటి అభిప్రాయం రాలేదనీ, రాకపోయినా ధర్నా చేసేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి సర్కారుకు ధైర్యముంటే ధర్నాకు అనుమతించాలని ఆమె సవాల్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జీవో 3తో మహిళలకు నియామకాల్లో తరతరాల పాటు నష్టం జరిగే ప్రమాదముందని హెచ్చరించారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరించాలని భావించామని చెప్పారు. ప్రజాపాలనలో ఎవరైనా, ఎక్కడైనా ధర్నాలు చేసుకోవచ్చంటూ కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పిందని విమర్శించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులపై ఆమె మాట్లాడుతూ "ఇది కరువు కాదు. కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సృష్టించిన కృత్రిమ కరువు " అని వ్యాఖ్యానించారు. అవగాహనరాహిత్యంతో ప్రభుత్వం చెరువులను నింపలేకపోయిందనీ, దాంతో ఆ నెపాన్ని ప్రకృతి వైపరిత్యంగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి అనుభవ రాహిత్యం కారణంగా రైతులు, ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రతి పక్షాలను పదే పదే బెదిరించడం అప్రజాస్వామికమని స్పష్టం చేశారు. నిజానికి రాష్ట్రంలో పోలీసులు స్వేచ్ఛ తో పనిచేస్తే ముఖ్యమంత్రిపై వందల కేసులు పెట్టాల్సి ఉండేవారని వ్యాఖ్యానించారు. అంతు చూస్తామని%ొా%మానవ బాంబులవుతారని ముఖ్య మంత్రి మాట్లాడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ అర్వింద్ ఎక్కడ నుంచి పోటీ చేసినా ఓడిస్తానని కవిత ఈ సందర్భంగా శపథం చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్లలో అర్వింద్‌ను ఓడించానని తెలిపారు. రానున్న పార్ల మెంటు ఎన్నికల్లోనూ ఓడిస్తాననీ, అదే తన ఎజెండా అని స్పష్టం చేశారు. అయితే, తాను పోటీ చేసే విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. అలాగే, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను బొందపెట్టేందుకు చూస్తున్నారని, అది ఆ పార్టీలతో సాధ్యం కాదన్నారు.

# ఆర్టీసీకి రథచక్రాలు, పునాదులు సిబ్బందే బాండ్స్ పేమెంట్స్ క్లియర్ చేస్తాం

- ఎన్నికల కోడ్ రాకముందే ప్రక్రియ ప్రారంభిస్తాం
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం: ఎండీ వీసీ సజ్జనార్
- ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ అవార్డుల ప్రదానోత్సవం



హైదరాబాద్: ఆర్టీసీకి రథచక్రాలు, పునాదులు సిబ్బందేననీ, వారిని నిరంతరం ప్రోత్సహించడంలోనూ, సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసానిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని టీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు, దసరా లక్కీ డ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్, టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్‌తో కలిసి 157 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడు తూ.. ప్రతి ఏటా అత్యుత్తమ విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులకు కూడా మహాలక్ష్మి స్కీమ్ పేరుతో అవార్డులు ఇవ్వాలని ఆర్టీసీ ఎమ్‌డీ సజ్జనార్‌కు సూచించారు. 2013 బాండ్స్ పూర్తిచేస్తామని సీఎం ప్రకటించారని తెలిపారు. రేపటి నుంచే బాండ్స్ పేమెంట్లను ఉద్యోగులకు ఇస్తామన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపే పేమెంట్ చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. పీఆర్సీపై సీఎంతో చర్చించి న్యాయం చేస్తానని హామీనిచ్చారు. పెండింగ్ బకాయిల చెల్లింపు ప్రభుత్వం దృష్టిలో ఉందనీ, వాటన్నింటినీ పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. పీఎఫ్, సీసీఎస్ తదితరాలు కార్మికులకు అందేలా చూస్తామన్నారు. అవార్డులు పొందిన వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఇస్తున్న జీరో టికెట్‌కు సంబంధించిన రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 24 కోట్ల మహిళలు ఇప్పటివరకు వినియోగించుకున్నారన్నారు. ఆర్టీసీలో త్వరలోనే నియామకాలు చేపట్టబోతున్నామనీ, కొత్త బస్సులు కూడా రాబోతున్నాయని ప్రకటించారు. సంస్థ బాగుకోసం ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తామన్నారు. వీసీ సజ్జనార్ మాట్లాడుతూ..ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. మేడారం మహాజాతరలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు. మహాలక్ష్మి స్కీం అమలు తర్వాత సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందనీ, అయినా, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. సిబ్బంది నిజాయతీతో ఉత్తమ సేవలందించడం వల్లే జాతీయస్థాయిలో సంస్థకు గుర్తింపు లభిస్తోందన్నారు. ఇటీవల ఏఎస్ఆర్‌టీయూ ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక ఐదు నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెలుచుకుందని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారు. రెండు వేల కొత్త బస్సుల కొనుగోలుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ నయా స్కెచ్..

ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది బీజేపీ. ఏ ఒక్క రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేయకుండా.. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో ఉంది పార్టీ అధిష్టానం. తాజాగా దక్షిది రాష్ట్రాలకు గేట్‌వేగా భావిస్తున్న తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది కమలదళం. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుపొందే లక్ష్యంతో పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ఆపరేషన్ ఆకర్ష్‌కి తెరలేపింది. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా.. ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. పెండింగ్ పార్లమెంట్ స్థానాలపై కసరత్తు చేస్తోంది. అయితే, ప్రకటించిన 9 స్థానాల్లోనూ బలమైన అభ్యర్థులు ఉండగా.. బలహీనంగా ఉన్న చోట చేరికలను ప్రోత్సహిస్తోంది కమలం పార్టీ. నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, పెద్దపల్లి నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే.. ఖమ్మం పార్లమెంట్ నుంచి పోటీ చేయాల్సిందిగా బీఆర్ఎస్ నేత జలగం వెంకట్రావుకు బీజేపీ ఆఫర్ ఇచ్చింది. మరో బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ సీతారం నాయక్‌ను కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కలిశారు. ఆయన్ను బీజేపీలోకి ఆహ్వానించారు. మహబూబాబాద్ టికెట్‌ను సీతారాం నాయక్‌కు ఇస్తామని ఆఫర్ ఇచ్చింది బీజేపీ నాయకత్వం.
ఇక పెద్దపల్లి పార్లమెంట్ సీటును కళాకారుడు మిట్టపల్లి సురేందర్‌కు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. మిగిలిన నల్లగొండ, వరంగల్ స్థానాల కోసం బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తోంది బీజేపీ. మహబూబ్‌నగర్ సీటు కోసం డీకే అరుణ, జితేందర్ రెడ్డి, శాంతకుమార్ మధ్య పోటీ నెలకొనగా.. మెదక్ సీటు కోసం రఘునందనరావు, గోదావరి అంజిరెడ్డి పోటీ పడుతున్నారు. సోయం బాపూరావు, సోలంకి శ్రీనివాస్, అభినవ్ సర్ధార్‌లు ఆదిలాబాద్ సీటును ఆశిస్తున్నారు.

# మెహందీ, హెన్నా తయారీలో ప్రమాదకర రసాయనం

హైదరాబాద్: హెన్నా, మెహందీ, తయారు చేస్తున్న నగ్రీస్ హెర్బ్స్ యూనిట్లలో సోదాలు చేసి నిబంధనలు పాటించకుండా హెన్నా, మెహందీ పౌడర్లు తయారు చేస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. గురువారం హైదరాబాద్‌లో తనిఖీలు చేపట్టారు. పాకీజా పేరుతో వీటిని మార్కెట్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా హెన్నా, మెహందీ, తయారు చేయడమే కాకుండా దీనిలో ప్రమాదకర పిక్రామిక్ అనే విషపూరిత రసాయనాన్ని ఉపయోగిస్తున్నట్టు నిర్ధారించారు. దీంతో ఆ సంస్థను సీజ్ చేసి ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో హెన్నా, మెహందీలు తయారు చేయొద్దని అధికారులు సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవనిడ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి హెచ్చరించారు. జుత్తు రాలకుండా, తెల్లబడకుండా, చేతులు అందంగా ఉండేందుకు చాలా మంది హెన్నా, మెహందీ, వాడుతున్నారు. మార్కెట్‌లో దొరికే చాలా ఉత్పత్తులు కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. అయితే వాటిలో రసాయనాలు మోతాదుకు మించి ఉపయోగిస్తున్నారు.

# రుణసాయం అరకొరే!-లక్ష్యం చేరుకోని బ్యాంకులు



పెద్దపల్లి:లక్ష్యానికి అనుగుణంగా పంట రుణాల మంజూరుపై బ్యాంకర్లు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం పంటలకు 70 శాతంలోపే రుణాలు ఇవ్వగా ఈ యాసంగికి రుణసాయం ఇంకా నత్తనడకన సాగుతోంది. పంట రుణ ప్రణాళికల అమలు లక్ష్యంలో బ్యాంకర్లు అంతంత మాత్రంగానే స్పందిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా జిల్లాల బ్యాంకర్ల వార్షిక రుణ ప్రణాళిక ఖరారై ఏడు నెలలు దాటింది. బ్యాంకులు ఏటా ఏయే రంగాలకు ఎంత మొత్తంలో రుణాలు ఇవ్వాలో జిల్లా స్థాయి కమిటీ ఆమోదముద్ర వేసింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం రూ. 12,532 కోట్లు నిర్దేశించారు. ఇందులో ఇప్పటి వరకు రూ.8,039 కోట్లు కేటాయించగా ఇంకా రూ.4,493 కోట్లు కేటాయించాల్సి ఉంది. ప్రభుత్వం పంట రుణ మాఫీ చేస్తామన్న హామీతో రుణాలు పునరుద్ధరణ చేసుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. ప్రతి మూడు నెలలకోసారి బ్యాంకర్ల సమీక్షలో లక్ష్యం చేరుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినా ఫలితం ఉండటం లేదు. పంట రుణాలు కావాలని అడిగిన రైతులకు ఆంక్షలు విధిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని చోట్ల బ్యాంకులకు వెళ్లిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. గత అడ్డంకులను అధిగమిస్తేనే నిర్దేశించుకున్న రుణ లక్ష్యం చేరుకోనున్నారు. ఏటా బ్యాంకులు తమ వార్షిక ప్రణాళికలో వ్యవసాయ, అనుబంధ రంగాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ఆచరణ మాత్రం ఉండటం లేదు. బ్యాంకర్ల నిర్లక్ష్యం మూలంగానే అన్నదాతలకు రుణ సాయం అరకొరగానే అందుతోంది. గత ప్రభుత్వం 2018 డిసెంబరు 11వ తేదీ వరకు ఉన్న పంట రుణాల్లో రూ.లక్ష వరకు మాఫీ చేసింది. వాటిని సకాలంలో ఇవ్వని కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త ప్రభుత్వం రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేస్తుందనే ఆశలో రైతులు ఉన్నారు. గత ప్రభుత్వం రూ.లక్ష లోపు పంట రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని చెప్పినా.. వివిధ కారణాలతో రూ.50 వేలు.. ఆపైన ఉన్న రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ కాలేదు. రుణమాఫీకి అర్హులైన రైతులు ఎంతమంది ఉన్నారనే జాబితాయే వ్యవసాయశాఖ, అటు బ్యాంకర్ల వద్ద లేకపోవడం గమనార్హం. రుణమాఫీ చేస్తుందన్న ఆశతో చాలా మంది రైతులు పంట రుణాల పునరుద్ధరణకు ముందుకు రావడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. వడ్డీ పెరుగుతుందని హెచ్చరిస్తుండటంతో కొంత మంది మాత్రమే ముందుకొస్తున్నారు. పునరుద్ధరణ చేసుకోని ఖాతాలు ఎన్‌పీఏ (నిరర్థక ఆస్తుల)లోకి వెళ్లే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా రుణమాఫీ చేసినా పునరుద్ధరణ చేసుకోని వారికి వచ్చే సొమ్ము వడ్డీకే సరిపోతుందని బ్యాంకర్లు పేర్కొంటున్నారు. రుణ ప్రణాళికలో పంట రుణాలతోపాటు వ్యవసాయ, అనుబంధ రంగాలకు లక్ష్యం కేటాయించారు. పంటల సాగు, యంత్ర పరికరాల కొనుగోళ్లు, బిందు, తుంపర సేద్యం, బోరుబావుల ఏర్పాటు, చేపల పెంపకం, పాడి పశువుల అభివృద్ధి, సాగు భూముల అభివృద్ధి తదితరాలకు రైతులకు రుణాలను మంజూరు చేయాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సహించేందుకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈసారి రూ.1,600 కోట్ల మేర లక్ష్యం విధించగా రూ.500 కోట్ల వరకు మాత్రమే రుణాలు పంపిణీ చేశారు. ఇతర ప్రాధాన్య రంగాలైన విద్య, గృహ నిర్మాణం తదితరాలకు రుణాలు మంజూరు చేస్తారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6.50 లక్షల మంది రైతులు సాగు చేస్తున్నారు. వానాకాలంలో అన్ని రకాల పంటల సాగు విస్తీర్ణం 12.40 లక్షల ఎకరాలుంటే, యాసంగిలో 8.10 లక్షల ఎకరాలు ఉంది. ఉద్యాన పంటలు 1.95 లక్షల ఎకరాల మేర సాగు చేయనున్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వరి సాగు విస్తీర్ణమైతే రెండింతలైంది. బ్యాంకర్లు ఏటా పంటలకు ఇచ్చే రుణ పరిమితిని పెంచుతూ వస్తున్నారు. ఈ ఏడాది వరి సాగు చేసే రైతులకు ఎకరానికి రూ.42 వేల నుంచి రూ.45 వేల లోపు చెల్లించాలి. కానీ చాలా మందికి పాత రుణాలకు వడ్డీలు చెల్లించుకుని వాటినే పునరుద్ధరిస్తున్నారు. కొత్తగా ఇచ్చేది చాలా తక్కువ. వాటిలోనూ ఎకరానికి సగటున రూ.38 వేలకు మించి ఇవ్వడం లేదు. అదీకాకుండా వడ్డీ రాయితీ కింద 3 శాతాన్ని ప్రభుత్వం బ్యాంకులకు ఏటా విడుదల చేసేది. నాలుగేళ్లుగా రాయితీ విడుదల చేయడం లేదు. ప్రతి మూడు నెలలకోసారి రుణ వితరణపై బ్యాంకర్లతో సమీక్షించాలి. గ్రామ స్థాయిలో వ్యవసాయశాఖ అధికారులతో రైతులకు అవగాహన కల్పించాల్సి ఉన్నా అటువంటివేమీ పకడ్బందీగా జరగకపోవడంతో రుణ పరిమితిపై రైతులకు అవగాహన కరవైంది.

# నూతన శోభ సంతరించుకోనున్న తాలిపేరు ప్రాజెక్టు




చర్ల :చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు రంగుల కల ఎట్టకేలకు నెరవేరనుంది. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం సుదీర్ఘకాలం తర్వాత పదిహేడేళ్లకు మళ్లీ ఈ ప్రాజెక్టు నూతన రంగుల శోభతో అలరించనుంది. ఎట్టకేలకు ఇందుకోసం రూ. 1.50 నిధులు మంజూరయ్యాయి. ప్రాజెక్టుకు ప్రతి అయిదేళ్లకోసారి రంగులు వేయాల్సి ఉన్నా.. కొన్నేళ్లుగా నిధుల లేమితో ఆ ఊసే లేకుండా పోయింది. ఫలితంగా ప్రాజెక్టు కళా విహీనంగా మారింది. దీంతో పాటు విలువైన వస్తువులు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా హయస్టు వంతెనకు రంగులు వేయకపోవడంతో సామాగ్రి తుప్పు పట్టే స్థితికి చేరింది. ఈ వంతెన అంతా ఇనుముతో కూడుకోవడంతో అది తుప్పుపట్టి నాణ్యత కోల్పోయే పరిస్థితి నెలకొంది. దీనిపై 'ఈనాడు' వరుస కథనాలనూ ప్రచురించింది. 17ఏళ్లగా రంగులు వేయకపోవడంతో రైతుల వరప్రదాయినికి భవిష్యత్తులో జరగనున్న నష్టంపై విశ్లేషణాత్మక కథనాలూ ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ప్రభుత్వం రంగులకు నిధులు మంజూరు చేసింది. తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం తర్వాత 2006లో చివరిసారిగా రంగులు వేశారు. ప్రాజెక్టుకు రంగుల ఆవశ్యకతపై అధికారులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఏళ్లతరబడి నిధుల మంజూరుకు నోచుకోలేదు. డ్యామ్ సేఫ్టీ సెల్ అధికారులు తమ పరిశీలనలో ఈ ప్రాజెక్టుకు రంగులు వేయాలని అధికారులకు సూచనలు చేశారు. రంగులు వేయకుంటే దాని రక్షణపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరికలు చేశారు. దీంతో ప్రాజెక్టు అధికారులు ఆ నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఇంకా జాప్యం చేస్తే ప్రాజెక్టులో ముఖ్యమైన ఇనుప సామాగ్రి నాణ్యత కోల్పోయి ప్రాజెక్టు రక్షణపై ప్రభావం తప్పదని నివేదికలో పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వం ప్రాజెక్టుకు రంగులు వేసేందుకు రూ. 1.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో హయస్టు వంతెనతో పాటు గేట్లు, కింద వంతెనకు సైతం పూర్తిస్థాయిలో రంగులు వేయనున్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెంగర్ ప్రక్రియ పూర్తిచేసిన అధికారులు అగ్రిమెంట్‌ను సైతం పూర్తిచేశారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. అనంతరం రెండు నెలలల్లో పనులు పూర్తి చేయనున్నారు. ఎట్టకేలకు ప్రాజెక్టు కొత్త కళను సంతరించుకోనుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పంట వైవిధ్యం.. ఆదాయం అధికం!



ఖమ్మం :అంతర సేద్యం లేదా పంటమార్పిడి ద్వారా ఒక రైతు తన పొలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించటమే పంట వైవిధ్యం. ఈ విధానం ద్వారా అధికాదాయం సముపార్జించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యంలో నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలవగా ఆ తరువాత ఖమ్మం జిల్లా కొనసాగుతోంది. ఆయిల్‌పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటం విశేషం. గతంలో రైతులు తమ పొలాల్లో వివిధ పంటలు, రకరకాల వంగడాలు సాగు చేసేవారు. కాలక్రమేణా ఒకే రకమైన పంటలను పండించటం మొదలుపెట్టారు. నేల ఆరోగ్యంలో పంటల వైవిధ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల భూసారం మెరుగుపడుతుంది. చీడపీడల ఉద్ధృతి తగ్గుతుంది. రసాయన ఎరువులు, కలుపు నివారణ మందులు, క్రిమిసంహారక మందులపై ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఏటా ఒకే పంటను సాగు చేయటం వల్ల చాలా నష్టాలు చేకూరతాయి. ముఖ్యంగా నేల ఆరోగ్యం, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుంది. భూమిలో ఉండే పోషకాల్లో సమతుల్యత దెబ్బతింటుంది. ఒకే పంటను పొలంలో ప్రతి సంవత్సరం సాగు చేయటం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి. సిఫారసు చేయని, సాగుకు అనువుగాని భూముల్లో ఆయా పంటలను పండించటం వల్ల రకరకాల సమస్యలు తలెత్తుతాయి. పెట్టుబడులు కూడా పూడని పరిస్థితులను రైతులు ఎదుర్కొంటారు. కాబట్టి కర్షకులు తమ పొలాల్లో రెండు, మూడు పంటలు వేసుకోవటం, మార్చుకోవటం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు.

# అసంపూర్తిగా పల్లె దవాఖానా నిర్మాణం



సత్తుపల్లి :మారుతున్న జీవనశైలితో గ్రామాల్లో మధుమేహం, రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మూత్రపిండాలు, గుండె, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులు వెలుగుచూస్తున్నాయి. ప్రాథమిక దశలో ఈ వ్యాధులను గుర్తించి తగిన మందులు వాడకపోవడంతో ప్రాణాల మీదకు వస్తున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 'పల్లె దవాఖానాలు' ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంఎఫ్ పథకం కింద జిల్లాలో 75 పల్లె దవాఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఏడాది దాటుతున్నా పనులు సగమే పూర్తయ్యాయి. కొన్నిచోట్ల స్థలం లేక పనులు మొదలుకాలేదు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటి నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వైద్యులను నియమించాలని గ్రామీణులు కోరుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కిష్టారం, ముద్దునూరు, బిల్లుపాడు, పుల్లయ్యబంజర్, లంకపల్లి, టేకులపల్లి, లింగగూడెం, భవన్నపాలెం, కందుకూరు, కుంచపర్తి, వెంకటాపురం గ్రామాల్లో ఆస్పత్రులున్నాయి. నిర్మాణాలు పూర్తయి బిల్లులు చెల్లించడంతో పనులు చేపట్టిన గుత్తేదారు వైద్యశాఖకు అప్పగించగా ఈ పదకొండు ఆస్పత్రుల్లో వైద్యసేవ లు ప్రారంభించారు. ఒక్కో దవాఖానాలో వైద్యుడు, పీహెచ్‌ఎన్, ఇద్దరు సిబ్బంది సేవలు అందిస్తున్నారు. మరో 22 భవనాలు పూర్తయినా ఆఖరి బిల్లులు చెల్లింపుకాకపోవడంతో వైద్యశాఖకు అప్పగించలేదు. ఇక వివిధ దశల్లో 36 భవన నిర్మాణాలు ఉన్నాయి. మధిర మండలం బనిగండ్లపాడు, మర్లపాడు, కొణిజర్ల మండలం తీగల బంజర, చిన్నగోపతి, పెద్దగోపతి, రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామాల్లో స్థలం గుర్తించకపోవడంతో పనులే ప్రారంభించలేదు. ఏడాది కిందట నిధులు మంజూరైనా భవన నిర్మాణాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో బిల్లుల చెల్లిస్తే నిర్మాణాలు పూర్తయ్యేవని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే మిగిలిన పల్లె దవాఖానాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

# తొలగిస్తారా.. కొనసాగిస్తారా!

## రేషన్ సరకులు తీసుకోని వారి జాబితా గుర్తింపు

### కొత్త కార్డుల మంజూరుపై అర్హుల్లో ఆశలు



పెద్దపల్లి :దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. కార్డు ఉండీ కొన్నేళ్లుగా సరకులు తీసుకోని వారిపై దృష్టి సారించారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో జిల్లాల వారీగా ఇప్పటివరకు సరకులు పొందని వారి రేషన్ కార్డుదారులను గుర్తించారు. ఆహారభద్రత కార్డులను ఇబ్బడిముబ్బడిగా ధనవంతులకు కూడా పంపిణీ చేయడంతో సరకులు తీసుకెళ్లడం లేదని నిర్ధారణకు వచ్చారు. వీరిని తొలగించడమా? లేక కొనసాగించడమా? అనే విషయమై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో బోగస్ కార్డుల తొలగింపుతో పాటు కొత్త కార్డులు మంజూరు కానున్నాయి. నిత్యావసర సరకుల పంపిణీలో అక్రమాల నివారణకు బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నారు. సొంత స్థలంలో కార్డు కలిగి ఉండి, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎక్కడ నుంచి అయినా సరకులు తీసుకునేందుకు ప్రభుత్వం 'పోర్టబిలిటీ' విధానం అమలు చేస్తోంది. దీనికి వినియోగదారుల నుంచి ఆదరణ పెరుగుతోంది. ఉద్యోగ, ఉపాధిరీత్యా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉమ్మడి జిల్లా పరిధిలో కరీంనగర్‌లో అధికంగా ఉండటంతో పోర్టబిలిటీ వినియోగంలో మొదటి స్థానంలో ఉంది. జగిత్యాలలో తక్కువ మంది ఈ సౌకర్యం వినియోగించుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో 2,37,984 కిలోలు, కరీంనగర్‌లో 6,28,850 కిలోలు, జగిత్యాలలో 63,675 కిలోలు, రాజన్న సిరిసిల్లలో 2,33,129 కిలోలను ప్రతి నెలా పోర్టబిలిటీ విధానంలో బియ్యం తీసుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు మూడేళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం అర్హులు నిరీక్షిస్తున్నారు. అప్పటి నుంచి మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేకుండా పోయింది. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పంపిణీ చేయడం లేదు. ఆహారభద్రత కార్డులు లేకపోవడంతో నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు.

ఆరోగ్యశ్రీ సేవలు అందక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎట్టకేలకు కొత్త కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నా యి. ఉమ్మడి జిల్లాలో 9,49,181 ఆహారభద్రత కార్డుల పరిధిలో దాదాపు 25 లక్షల మంది సభ్యులున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య సేవలకు పొందేందుకు కొందరు ధనవంతులు, అనర్హులు కూడా రేషన్ కార్డులు పొందారు. గతంలో నిర్వహించిన అంతర్గత తనిఖీల్లో బోగస్ కార్డులు గుర్తించినప్పటికీ తొలగింపుపై సందిగ్ధం నెలకొంది.

# గ్రామాల్లో నకిలీ సేంద్రియ ఎరువుల విక్రయాలు



జగిత్యాల :జిల్లాలో ఈ యాసంగిలో సాగునీటి లభ్యతతో సాధారణం కన్నా అధికంగా పంటలను సాగుచేస్తున్నారు. ఇప్పటికే పలు ఆరుతడి పంటలను విత్తుకోగా వరినార్లు పోస్తున్నారు. ఇదే అదనుగా మోసగాళ్లు నకిలీ ఉత్పాదకాలను రైతులకు అంటగడుతున్నారు. చాలా గ్రామాల్లో కంపెనీల ప్రతినిధులు రైతుల నుంచి అడ్వాన్సులు తీసుకుని గుట్టుగా సేంద్రియ ఎరువుల బస్తాలను సరఫరా చేస్తున్నారు. సేంద్రియ ఎరువులు, మిశ్రమ, ఎరువులు, గంటగోళీలు, జింకుసల్ఫేట్, వర్మివాష్, వర్మికంపోస్టు, బయో ఫర్టిలైజర్స్, పోషక మందుల పేరిట పెద్దఎత్తున నకిలీ, మోసపూరిత ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంట ఉత్పాదకమైనా సదరు కంపెనీ స్థానిక ఏవో ద్వారా విక్రయ లైసెన్సును తీసుకోవాలి. నిర్దేశిత దుకాణంలోనే రైతులకు విక్రయించాలి. దుకాణాల్లో ఉత్పత్తుల నిల్వలు, ధరలను దుకాణం ఎదుట బోర్డుపై రాయాలి. ఏ ఉత్పాదకమయినా గ్రామాల్లో అడ్వాన్సులు తీసుకుని రైతులకు నేరుగా అమ్మకూడదు. కానీ మోసపూరిత కంపెనీల పేరిట ఉత్పత్తులను రైతులకు నేరుగా అంటగడుతున్నారు. తమకు పన్నులు తగ్గినందున ధర తగ్గించి ఇస్తామని నమ్మబలికి రైతుల నుంచి అడ్వాన్సు తీసుకుని రాత్రికిరాత్రే ఉత్పాదకాలను వాహనాల్లో రైతుల ఇళ్లవద్దకు చేరుస్తున్నారు.

పేరిట పెద్దఎత్తున నకిలీ, మోసపూరిత ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంటవీటిని వాడితే పంటలకు ఎలాంటి ఉపయోగం లేకపోగా ప్రశ్నిద్దామంటే స్థానికంగా విక్రయదారుగానీ, దుకాణంగానీ ఉండనందున రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంట ఉత్పాదకమైనా సదరు కంపెనీ స్థానిక ఏవో ద్వారా విక్రయ లైసెన్సును తీసుకోవాలి. నిర్దేశిత దుకాణంలోనే రైతులకు విక్రయించాలి. దుకాణాల్లో ఉత్పత్తుల నిల్వలు, వ్యవసాయశాఖ అను మతిగల దుకాణం లేనందున సదరు ఎరువులు, పోషకాల శాంపిళ్లను తీసి పరీక్షకు పంపలేకపోతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

పోషకాల పేరిట ఇస్తున్న సంచుల్లో చెక్కపొట్టు, పూడిక మట్టి, రసాయనాలను కలిపి రైతులకు అంటగడుతుంటారు. వీటిని వాడినపుడు పొలాల్లోని నీరు రంగుమారటం తప్పితే ఎలాంటి ఫలితం ఉండదు. రైతుబంధు కమిటీలు, రైతుసంఘాలు, ఏఈవోలు, అభ్యుదయ రైతులను అప్రమత్తం చేసి నకిలీల అమ్మకాలను అరికట్టాలి. రాష్ట్రప్రభుత్వం పేర్కొంటున్నట్లు నకిలీ ఉత్పత్తులను అమ్మినవారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించాలి.

# అస్తవ్యస్తంగా తాగునీటి సరఫరా

## పైపులు పగిలి పారుతున్న నీరు..!



పెద్దపల్లి: తాగునీటి వ్యవస్థను మెరుగుపరిచి, ఇంటింటికీ శుద్ధ జలాలు అందించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. నాసిరకంగా చేసిన పనులతో ఎక్కడికక్కడ పైపులు పగిలి నీరంతా వృథాగా పారుతోంది. జిల్లాకేంద్రంలో పైపుల లీకేజీ తీవ్రంగా ఉంది.

భగీరథ పైపులైన్లు దెబ్బతిని తాగునీటిని ఇతర అవసరాలకు వాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఏటా తాగునీటి అవసరాలు తీర్చడానికి రూ.లక్షలు వెచ్చిస్తున్నా నిర్వహణపరమైన లోపాలతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పెద్దపల్లి పురపాలికలో విలీనమైన గ్రామాల పరిస్థితి గతంతో పోలిస్తే మరింత దిగజారింది. పెద్దపల్లి పట్టణంలో ఏ వీధిలో చూసినా పైపుల లీకేజీలే కనిపిస్తున్నాయి. ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట కొత్తగా సమస్య వెలుగుచూస్తోంది. నిత్యం రెండు చోట్ల మరమ్మతులు నిర్వహిస్తుండగా ప్రతి నెలా 50 వరకు అతుకులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కో లీకేజీ మరమ్మతు కోసం రూ.1000 నుంచి రూ.2 వేల వరకు వెచ్చిస్తున్నారు. ఇలా కేవలం మరమ్మతుల కోసమే నెలకు రూ.లక్ష వరకు వ్యయమవుతోంది. పట్టణంలోని ప్రతి వీధిలోనూ ఇలాంటి లీకేజీల బెడద తీవ్రమైంది. ఫలితంగా నల్లాల ద్వారా మురుగు రావడం పరిపాటిగా మారింది. అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, గుత్తేదా రుల నిర్లక్ష్యం లీకేజీలకు కారణమవుతోంది. రాజీవ్ రహదారి విస్తరణ సమయంలో పైపులైన్‌ను రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా అవేవీ పట్టించు కోలేదు. పాత పైప్‌లైన్ రోడ్డు దిగువకు వెళ్లడంతో భారీ వాహనాలు వచ్చిన పుడు రహదారి మధ్యలో లీకేజీలు ఏర్పడుతున్నాయి. అయ్యప్ప ఆలయం నుంచి అమర్‌నగర్ వరకు రహదారి విస్తరించిన సమయంలోనూ పైప్‌లైన్‌లను రోడ్డు వెలుపలికి మార్చకపోవడంతో వాహనాల తాకిడికి పైపులు పగిలి లీకేజీలు ఏర్పడ్డాయి. వీటి మరమ్మతుకు కూడా మున్సిపల్ అధికారులు ప్రయత్నించడం లేదు. ఇక వేంకటేశ్వరాలయం నుంచి ఆస్పత్రికి వెళ్లే దారిలో భారీ వాహనాలను నిలిపి ఉంచడంతో ఈ ప్రాంతంలోని పైపులు సైతం ధ్వంసమవుతున్నాయి.

## 5 ట్రిలియన్ డాలర్ల

# ఎకానమీగా ఆవిర్భావం ఖాయం



న్యూఢిల్లీ: మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు, అదనపు సంస్కరణలు, మెరుగైన సాంకేతికతను అవలంభించడం వంటి చర్యలకు కేంద్రం సంపూర్ణ మద్దతును అందిస్తుందని భారత్ కార్పొరేట్ విశ్వసిస్తోంది. ఈ దన్నుతో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించగలమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. డెలాయిట్ టచ్ తోహ్మత్సు ఇండియా ఎల్ఎల్పీ నిర్వహించిన సీఎక్స్ఓ సర్వేలో వెల్లడైన కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిస్తే... వచ్చే ఆర్థిక సంవత్సరంలో బలమైన ఆర్థిక వృద్ధిని భారత్ నమోదు చేస్తుందని వ్యాపార ప్రముఖులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్‌తో ప్రారంభమయ్యే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతంకన్నా ఎక్కువగా వృద్ధి రేటు నమోదవుతుందని 50 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. తద్వారా ఎకానమీపై పూర్తి ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధిక రేటును అంచనా వేస్తున్న పారిశ్రామిక రంగాలలో ఆటోమోటివ్ (50 శాతం), వినియోగం, రిటైల్ (66 శాతం), సాంకేతికత, మీడియా, టెలికమ్యూనికేషన్ (47 శాతం) శక్తి, సంబంధిత వనరులు (44 శాతం) ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు, పెరిగిన వాణిజ్య భాగస్వామ్యాలు, లాజిస్టిక్స్ వ్యయాల తగ్గింపు, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచే విధానాలు (తయారీలో తెలివైన ఆటోమేషన్, స్థిరమైన సాంకేతిక పరిజ్ఞానాల వైపు పెట్టుబడిని పెంచడం వంటివి) వృద్ధి ఊపును మరింత పెంచుతాయి. వినియోగదారుల ప్రాధాన్యతలను మారడం, బలమైన డిమాండ్, పట్టణీకరణ వృద్ధికి దోహదపడే ఇతర అంశాలు. ఆవిష్కరణలు, పరిశోధనలకు గ్లోబల్ హబ్‌గా భారతదేశం తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఉత్పాదక రంగం, సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు అవసరం. సెమీకండక్టర్ పరిశ్రమలో గణనీయమైన వృద్ధిని అంచనా వేస్తున్నందున పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం నుండి సమగ్రమైన, దీర్ఘకాలిక పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను పారిశ్రామిక వర్గాలు ఆశిస్తున్నాయి. స్థానిక కంపెనీలకు పరిశోధనా, అభివృద్ధి రంగాల్లో మద్దతు అవసరమని సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. 57 శాతం మంది పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించడానికి సమర్థవంతమైన మేధో సంపత్తి హక్కుల ఫ్రేమ్‌వర్క్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇటువంటి వ్యూహాత్మక చర్యలు భారతదేశానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. హై-టెక్నాలజీ తయారీ రంగాలలో పోటీతత్వాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ఆధునిక వ్యాపారానికి ఆధారం అయ్యిందని, వృద్ధికి అసాధారణ అవకాశాలను అందిస్తోందని పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. దాదాపు 99 శాతం మంది ఏఐ మరింత పురోగతిని ఆకాంక్షిస్తున్నారు. కాగా, 70 శాతం వినియోగ, రిటైల్ వ్యాపారాలు ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ మద్దతును కోరుతున్నారు. డేటా అంశాల్లో నైతిక విధానాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెబుతున్నారు. 4.0 సాంకేతికతలను (ఏఐ, ఎంఎల్, ఎన్ఎల్పీ, కంప్యూటర్ విజన్) అమలు చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని పరిశ్రమ పెద్దలు అంచనా వేస్తున్నారు, దానితో పాటు మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో నిరంతర ప్రయత్నాలతో పాటు, ముఖ్యంగా టైర్-2, 3 నగరాల్లో మానవ, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. భారతదేశ వృద్ధిని ప్రోత్సహించడానికి, స్థిరమైన వ్యాపార విస్తరణకు, దేశంలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి పన్ను ఖచ్చితత్వం అవసరమని 80 శాతం మంది పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. భౌగోళిక ఉద్రిక్తతల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించడం లో భాగంగా, జీ 20 దేశాలు సమన్వయంతో పనిచేయాలని, సరఫరాల చైన్‌ను క్రమబద్ధీకరించాలని పారిశ్రామికవేత్తలు ఉద్ఘాటించారు.

## ఉద్యోగులకు షాక్ ఇచ్చిన పేపాల్..

# ప్రపంచవ్యాప్తంగా 2,500 మందిపై వేటు


ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. గూగుల్ , మైక్రోసాఫ్ట్ , అమెజాన్ , ట్విట్టర్, లింక్డిన్, మెటావంటి టెక్ దిగ్గజాలు ఒకదాని తర్వాత ఒకటి సంస్థలోని ఉద్యోగులను ఇప్పటికే తొలగించాయి. పలు కంపెనీలు ఇంకా లేఆఫ్స్ కొనసాగిస్తున్నాయి. ఆయా సంస్థలు గత ఏడాది కాలంగా విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా మరో దిగ్గజ సంస్థ లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ దిగ్గజం పేపాల్ ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం ఉద్యోగులను తొలగించనున్న ట్లు ప్రకటించింది. కంపెనీ నిర్ణయంతో సుమారు 2,500 మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ మేరకు ఉద్యోగులకు కంపెనీ సీఈవో అలెక్స్ క్రిస్ లేఖ రాశారు. ఉద్యోగాలు కోల్పోతున్న వారికి ఈ వారాంతంలో సమాచారం అందజేస్తామని లేఖలో వెల్లడించారు. కంపెనీలో డూప్లికేషన్ తగ్గించడం, వనరులను సమర్థంగా




వినియోగించడం, ఆటోమేషన్ వినియోగంతో సంక్లిష్టతలు తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధికి అవకాశం ఉన్న విభాగాల్లో తమ పెట్టుబడులు కొనసాగిస్తామని ఈ సందర్భంగా క్రిస్ పేర్కొన్నారు.

## రెడ్డీస్ లాభం 1,379 కోట్లు..

# క్యూ3లో 11 శాతం పెరిగిన ప్రాఫిట్




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.1,379 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,247 కోట్లతో పోలిస్తే 11 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.6,770 కోట్ల నుంచి రూ.7,215 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం కంపెనీకి కలిసొచ్చింది. ముఖ్యంగా ఇక్కడి మార్కెట్లోకి కొత్త ఔషధాలను విడుదల చేయడంతోపాటు గత మందులకు డిమాండ్ అధికంగా ఉండటం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికాలో కంపెనీ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.3,349 కోట్లకు చేరుకున్నాయి. యూరప్ నుంచి రావాల్సిన ఆదాయం 15 శాతం భారత్‌లో కంపెనీ ఔషధాలను విక్రయించడంతో రూ.1,180 కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే త్రైమాసికం కంటే ఇది 5 శాతం అధికం. అలాగే అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి రూ.1,283 కోట్లు లభించాయి. అంతర్జాతీయంగా జనరిక్ ఔషధాలు విక్రయించడంతో రూ.6,309 కోట్ల నిధులు సమకూరాయి. ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో రూ.20,833 కోట్ల ఆదాయంపై రూ.4,261 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఔరిజెన్ ఆంకాలజీలో రూ.650 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనకు బోర్డు అనుమతినిచ్చింది. కంపెనీ షేరు ధర రూ.5,845.75 వద్ద ముగిసింది.

## మార్కెట్లలో యూనియన్ బడ్జెట్ టెన్షన్..

# నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..

కొత్త వారంలో వరుసగా రెండో రోజు సైతం దేశయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించాయి. దీనికి తోడు యూనియన్ బడ్జెట్ ప్రకటన ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఉదయం 9.18 గంటల సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంలో ట్రేడింగ్ కొనసాగిస్తుండగా.. మరో సూచీ నిఫ్టీ 50 పాయింట్ల మేర నష్టంలో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 210 పాయింట్ల నష్టంతో కొనసాగుతున్నాయి. అయితే ఈ క్రమంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మాత్రం 64 పాయింట్ల మేర లాభంతో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో ప్రధానంగా అమెరికా మార్కెట్లు సైతం నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించటం, రానున్న ఫెడ్ మీటింగ్, మధ్యంతర బడ్జెట్ దేశీయ పెట్టుబడిదారులను అప్రమత్తం చేశాయి. ఈ క్రమంలో టీసీఎస్, వోల్టాస్, ఎల్ టి కంపెనీల షేర్లు ప్రధానంగా ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. ఎన్ఎస్ఈలో టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, కోల్ ఇండియా, రిలయన్స్, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్, బీపీసీఎల్, సన్ ఫార్మా, టాటా స్టీల్, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, నెస్లే, ఐటీసీ, ఐషర్ మోటార్స్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని




కొనసాగిస్తున్నాయి. ఇదే క్రమంలో ఎల్ టి, టైటాన్, కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ టిఐఎమ్, ఎస్బీఐ లైఫ్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్, హీరో మోటార్స్, విప్రో, పవర్ గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ, అపోలో హాస్పిటల్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్స్యూమర్ సహా మరిన్ని కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా మార్కెట్లో కొనసాగుతున్నాయి.

# 2జీ, 3 జీ సేవలను పూర్తిగా నిలిపివేయండి..

## ట్రాయ్‌కు జియో, వొడాఫోన్ ఐడియా ప్రతిపాదనలు

దేశంలో ఒకవైపు ఇంటర్నెట్ సేవలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. 4జీ, 5జీ అంటూ టెలికం సంస్థలు తమ నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయి. అయినప్పటికీ 2జీ, 3జీ సర్వీసులు వాడేవాళ్లు దేశంలో చాలానే ఉన్నారు. గ్రామాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో పెద్దవాళ్లు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జీ సేవలనే వినియోగించుకుంటున్నారు. అయితే అలాంటి వాళ్లకు షాక్ ఇచ్చేందుకు జియో, వొడాఫోన్ ఐడియా సిద్ధమయ్యాయి. 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా 2జీ, 3జీ సేవలు అందించడం అవసరం లేదని.. వాటిని పూర్తిగా నిలిపివేయాలని తాజాగా టెలికం నియంత్రణ సంస్థ ( ట్రాయ్)కు ప్రతిపాదించాయి. దీనికి సంబంధించి కేంద్రమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించాయి. 2జీ/3జీ సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ట్రాయ్‌కు జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జీ, 5జీలోకి మారతారని అభిప్రాయపడింది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని వివరించింది. అంతేకాకుండా 5జీ ఎకో సిస్టమ్ వృద్ధిలో వేగవంతమవుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జీ ఎకోసిస్టమ్ కీలక పాత్ర పోషిస్తుందని జియో అభిప్రాయపడింది. అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని పేర్కొంది. ఇప్పటికీ పాతకాలపు 2జీ నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జీ, 5




జీ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకోలేకపోతున్నారని తెలిపింది. అధునాతన కలిగిన స్మార్ట్‌ఫోన్ వినియోగించే సామర్థ్యం లేకపోవడం అలాగే వాటికి కొనే స్తోమత లేకపోవడంతో చాలామంది పాతకాలపు టెక్నాలజీనే వాడుతున్నారని తెలిపింది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తుందని అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తుండటంతో వారంతా 4జీ, 5జీకి మారాలంటే తమ ఫోన్లను మార్చాల్సి ఉంటుంది. కొత్త హ్యాండ్‌సెట్ కొనడం కోసం కనీసం 5 నంచి 10 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అది కాకుండా స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ రాని వృద్ధులు కూడా చాలామందే ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2జీ, 3జీ సర్వీసులను పూర్తిగా నిలిపివేయడం సాధ్యమయ్యే పనేనా? అని ఒక వాదన కూడా వినిపిస్తుంది.

## క్యూ3వో కుమ్మేసిన అదానీ టోటల్ గ్యాస్.. కీ హైలైట్స్ ఇవే..!!





అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీల్లో ఒకటైన అదానీ టోటల్ గ్యాస్ తాజాగా తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను నేడు ప్రకటించింది. హిండెన్ బర్గ్ దాడి తర్వాత కంపెనీ ఊహించని రీతిలో పుంజుకుని మంచి ఫలితాలను ప్రకటించింది. అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ డిసెంబర్ త్రైమాసికంలో రూ.177 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.150 కోట్ల కంటే 18 శాతం అధికం. అలాగే మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 శాతం పెరిగి రూ.1,244 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో %జుదీ×ణూా% రూ.300 కోట్లకు చేరుకుంది. దేశంలోని అన్ని భౌగోళిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగంగా ట్రాక్ చేయడం ద్వారా రూపంలో సహజ వాయువును సులభంగా యాక్సెస్ చేయడం అదానీ టోటల్ గ్యాస్ ప్రస్తుత ప్రాధాన్యత కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. అదానీ టోటల్ ఎనర్జీస్ ఈ-మొబిలిటీ లిమిటెడ్ దేశంలోని 10 రాష్ట్రాల్లోని 46 నగరాల్లో 329 ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ప్రారంభించింది. దీనికి తోడు అదనంగా వివిధ ప్రాంతాల్లో 1050 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడైంది. రానున్న కాలంలో వీటిని దేశంలోని 20 రాష్ట్రాల్లోని 130 నగరాలకు విస్తరిస్తామని కంపెనీ చెబుతోంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చిన మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాజెక్ట్‌పై సన్నాహక పని ఇప్పటికే ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఎల్ఎన్జీ రిటైల్ అవుట్‌లెట్‌ను నిర్మించడం ద్వారా రవాణా ఇంధనంగా ఎల్ఎన్జీ విభాగంలో అవకాశాలను ప్రారంభించింది. గుజరాత్‌లోని దహేజ్‌లో జూలై 2024 నాటికి ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా అంతటా వివిధ వ్యూహాత్మక ప్రదేశాలలో ఎల్ఎన్జీ స్టేషన్ నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి ప్రణాళికను కంపెనీ సిద్ధం చేసింది.

## పెరిగిన పసిడి ధరలు!

గత 2-3 రోజులుగా స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు మళ్లీ షాక్ ఇస్తున్నాయి. వరుసగా రెండోరోజు పసిడి ధరలు పెరిగాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,150 ఉంటే.. 24 క్యారెట్ల ధర రూ.63,420గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000గా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా నమోదైంది. చెన్నైలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.58,600, 24 క్యారెట్ల ధర రూ.63,930గా ఉంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,000 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.63,270 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,800, 24 క్యారెట్ల ధర రూ.63,050 ఉంది.

## రిమోట్ వర్కింగ్‌పై మేనేజర్లకు ఐబీఎం వార్నింగ్



ఇప్పటికీ రిమోట్ వర్కింగ్‌లో ఉన్న మేనేజర్లకు ఐబీఎం గట్టి వార్నింగ్ ఇచ్చింది. కంపెనీ సమీపంలో నివసించాలని లేదా సంస్థ నుంచి వైదొలగాలని అల్టిమేటం జారీ చేసింది. వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయంలో లేదా క్లైంట్ లొకేషన్‌లో తక్షణమే రిపోర్ట్ చేయాలని అమెరికా కేంద్రంగా కంపెనీలో పనిచేసే మేనేజర్లందరినీ ఐబీఎం హెచ్చరించింది. వైద్యపరమైన కారణాలతో రిమోట్ వర్క్ మినహాయింపు పొందుతున్న వారు ఆగస్ట్ నాటికి ఐబీఎం కార్యాలయాల సమీపానికి రీలొకేట్ కావాలని కోరింది. ఐబీఎం కార్యాలయాలకు దగ్గరగా చేరుకోని వారు, రిమోట్ అప్రూవ్ కలిగిన ఉద్యోగాల్లో లేని వారు ఐబీఎం నుంచి నిష్క్రమించవచ్చని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ గ్రాంగర్ పేర్కొన్నారు. ముఖాముఖి సంప్రదింపులు, వెసులుబాటు మధ్య సమతూకం పాటించే పని వాతావరణం కల్పించే దిశగా ఐబీఎం దృష్టి సారిస్తుందని కంపెనీ ప్రతినిధి చెప్పారు. ఎగ్జిక్యూటివ్‌లు, మేనేజర్లు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయాల్లో పనిచేయాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఇక ఐబీఎం సీఈవో అర్వింద్ కృష్ణ కార్యాలయంలో పనిచేయడం అవసరాన్ని గతంలో పలుమార్లు నొక్కిచెప్పారు. ఆన్ సైట్‌లో పనిచేయని వారికి పదోన్నతులు దక్కడం అరుదని బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచ ఎకానమీపై ఐఎంఎఫ్ కీలక ప్రకటన

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి 2024 అవుట్‌లుక్‌ను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అప్‌గ్రేడ్ చేసింది. ఒడిదుడుకులను ఎదుర్కొంటూ అమెరికా వృద్ధి పయనం, ద్రవ్యోల్బణం నెమ్మదించడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. తాజా అవుట్‌లుక్‌లో 2024 వృద్ధి రేటును ఇంతక్రితం 2.9 శాతం అంచనాల నుంచి 3.1 శాతానికి పెంచింది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ద్రవ్యోల్బణం అవుట్‌లుక్‌ను తగ్గించింది. 2023లో 6.8 శాతం ద్రవ్యోల్బణం ఉంటే, 2024లో ఇది 5.8 శాతానికి, 2025లో 4.4 శాతానికి తగ్గుతుందని అంచనావేసింది. అగ్ర దేశాల్లో ద్రవ్యోల్బణం 2024లో 2.6 శాతం ఉంటే 2024లో 2 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఇక ప్రపంచ వాణిజ్య వృద్ధి రేటు 2024లో




3.3శాతంగా ఉంటే, 2025లో 3.6 శాతానికి పెరుగుతుందని తెలిపింది.

## ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్..?

భారతదేశం వాస్తవ జీడీపీ వృద్ధి 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేస్తుంది. మధ్యంతర కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలను పేర్కొంది. 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదని, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పేర్కొంది. రానున్న మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పేర్కొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచం కేవలం 2 శాతం వృద్ధి సాధించబోతుందని, కానీ భారత్ రానున్న రోజుల్లో 7 శాతం వృద్ధి సాధించబోతున్నట్లు ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీన్ని ఎకనామక్‌సర్వేగా భావించకూడదని నాగేశ్వరన్ స్పష్టం చేశారు. ఆర్థికనివేదిక ప్రకారం భారతదేశ వృద్ధిని రెండు దశలుగా విభజించారు. 1950 నుంచి 2014 వరకు ఒకదశ. 2014-2024 వరకు రెండో దశగా పరిగణించారు. 2012-13, 2013-14 మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ బలహీనపడినట్లు




నివేదిక చెప్పింది. దాంతో జీడీపీ 5 శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు చేసినట్లు తెలిసింది. ఆహార ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండడం, ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు.. వంటి అంశాలు గతంలో వృద్ధి క్షీణించేందుకు కారణాలుగా మారినట్లు నివేదికలో వెల్లడించారు.

## టాలీవుడ్ కి పరిచయమవుతున్న ఒంగోలు పిల్ల 'అపూర్వ'



యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన "హ్యాపీ ఎండింగ్" సినిమాలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ బ్యానర్ల మీద సంయుక్తంగా యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలుగా నిర్మించారు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించిన ఈ "హ్యాపీ ఎండింగ్" సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్ గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా సినిమా హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపింది తెలుగమ్మాయి, హీరోయిన్ అపూర్వ రావ్. తమ నేటివ్ ప్లేస్ ఒంగోలని, నాన్న ఉద్యోగరీత్యా ఫ్యామిలీ గుజరాత్ షిఫ్ట్ అయ్యామని అన్నారు. చైల్డ్ హుడ్ గుజరాత్ లో, కువైట్ లో జరగగా ఇండియా తిరిగి వచ్చి గ్రాడ్యుయేషన్ చేసి కొంత కాలం జాబ్స్ చేశానని అన్నారు. జాబ్స్ ఏవీ నాకు సంతృప్తినివ్వలేదని, సినిమాల మీద ఆసక్తి ఉన్నా పేరెంట్స్, ఫ్రెండ్స్ ఎవరూ ఎంకరేజ్ చేసేవారు కాదన్నారు. కొన్నాళ్లకు యాక్టింగ్ వైపు రావాలని నిర్ణయించుకుని హైదారాబాద్ లో దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్ లో జాయిన్ అయి ట్రైనింగ్ తీసుకోగా ఆ టైమ్ లో పరిచయమైన కొందరు అసిస్టెంట్ డైరెక్టర్స్, వారి కామన్ ఫ్రెండ్స్ ద్వారా "హ్యాపీ ఎండింగ్" సినిమా ఆడిషన్స్ కు వెళ్లానని అన్నారు. తెలుగు బాగా మాట్లాడే అమ్మాయి కావాలి, బాగా పర్ ఫార్మ్ చేయాలి అనేది వాళ్ల రిక్వైర్ మెంట్ కాగా నేను చేసిన ఆడిషన్ వాళ్లకు నచ్చి ఈ మూవీలో హీరోయిన్ గా తీసుకున్నారన్నారు. "హ్యాపీ ఎండింగ్" సినిమాకు యూత్ ఫుల్ మూవీ అనే పేరు వచ్చింది కానీ సినిమాలో చాలా హ్యూమర్, ఫన్ ఉంటాయని ఆమె అన్నారు. ప్రతి పది నిమిషాలకు బాగా నవ్వుకుంటారని, మాకు ఆ విషయం తెలుసుకాబట్టి బయట సినిమా మీద ఎలాంటి ఇంప్రెషన్ ఉన్నా%ా%టెన్షన్ పడటం లేదన్నారు. సినిమాలో హీరోకు ఒక ప్రాబ్లమ్ ఉంటుంది, దాని వల్ల ఆయన చేయాలనుకున్న పనులు చేయలేకపోతాడు. ఈ కాన్ ఫ్లిక్ట్ ను హీరో ఎలా ఎదుర్కొన్నాడు, అందుకు అతను చేసే ప్రయత్నాలు హ్యూమరస్ గా ఉంటాయన్నారు. ఈ మూవీ చూసిన వాళ్లు బాగా ఎంజాయ్ చేస్తారు, ఎంటర్ టైన్ అవుతారని ఆమె అన్నారు.

# దేవర రాకపోతే డేట్ కబ్జా మరి పుష్పరాజ్ ని మరిచిపోయారా?

ఏప్రిల్ 5న దేవర సినిమా వస్తుంది అని నందమూరి అభిమానులంతా ఫిక్స్ అయిపోయారు. ఇక మూడు నెలల్లో దేవర ఆడియన్స్ ముందుకి వస్తుంది అనుకుంటున్న సమయంలో దేవర సినిమా వాయిదా పడుతుంది అనే వార్త ఎక్కువగా వినిపిస్తోంది. మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు కానీ దేవర సినిమా దాదాపు ఆగస్టు 15కి దేవర వస్తుంది అనే మాట వైరల్ అయ్యింది. ఈ రెండు విషయాల్లో ఏదీ అఫీషియల్ కాదు కానీ ఆగస్టు 15నే పుష్ప 2 వస్తుంది అంటూ మైత్రీ మూవీ మేకర్స్ క్లియర్ గా చెప్పేసారు. పుష్ప 2 వెనక్కి వెళ్తే ఆ డేట్ కి దేవర వస్తాడు అనుకుంటున్నారు. ఇది కూడా రూమర్ గా మాత్రమే వినిపిస్తోంది. 200 రోజుల్లో పుష్ప 2 వస్తుంది అంటూ మైత్రీ మూవీ మేకర్స్ కన్ఫర్మ్ చేసేసారు కాబట్టి ఈ డేట్ ని మిస్ అయ్యే అవకాశం కనిపించట్లేదు. అయితే బాలీవుడ్ లో ఇదే డేట్ కి అజయ్ దేవగన్ నటించిన సింగం సినిమా రిలీజ్ అవుతోంది. బాలీవుడ్ నుంచి స్టార్ హీరోలు హ్యాజ్ క్యామియో ప్లే చేస్తున్న ఈ సినిమాపై బీటౌన్ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. సింగం-పుష్ప 2 క్లాష్ పడితే పుష్పకి నార్త్ లో థియేటర్స్ ఇష్యూ వచ్చే అవకాశం ఉంది. ఈ పాయింట్ ని కన్సిడర్ చేసి పుష్ప




ఒకవేళ వెనక్కి వెళ్తే మాత్రం ఆ డేట్ కి దేవర కాకుండా%ా% నాని వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం నాని నటిస్తున్న సరిపోదా శనివారం సినిమా ఆగస్టు 15 డేట్ ని లాక్ చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు టాక్. ఈ డేట్ సరిపోదా శనివారం చేతికి వెళ్లాలి అంటే పుష్ప 2 వాయిదా పడాలి, దేవర కూడా ఆ డేట్ మిస్ అవ్వాలి. మిస్ అయితే అప్పుడు నాని సినిమా ఆగస్టు 15న థియేటర్స్ లోకి వచ్చే ఛాన్స్ ఉంది.

# హీరోయిన్ గా మారిన స్వాతి చినుకులు నీల..





ఇండస్ట్రీకి వచ్చేవాళ్ళందరూ హీరోహీరోయిన్లు కావాలనే వస్తారు. కానీ, ఆ అవకాశం ఎప్పుడు వస్తుంది అనేది చెప్పడం కష్టం. ఇక ఆ స్థాయి వరకు వెళ్లాల్లి అంటే ఇండస్ట్రీలోనే ఉండాలి. అందుకే చాలామంది ముందు చిన్న చిన్న పాత్రలు అయినా చేటు ఉంటారు.. ఇంకొంతమంది సీరియల్స్ లో మెప్పిస్తూ ఉంటారు. అలా సీరియల్స్ తో మెప్పించి స్టార్స్ అయిన వారు చాలామంది ఉన్నారు.

ఇప్పుడు ఆ లిస్ట్ లోకి కోలీవుడ్ నటి రచిత మహాలక్ష్మీ చేరింది. సీరియల్ హీరోయిన్ గా ఆమె ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన స్వాతి చినుకులు సీరియల్ పెద్ద సక్సెస్ ను అందుకుంది. అందులో నీలగా ఆమె పాత్ర అద్భుతమని చెప్పాలి. ఈ సీరియల్ తరువా రచిత తెలుగులో ఎక్కడా కనిపించలేదు. ఈ మధ్యనే ఆమె తమిళ్ సినిమాల్లో చిన్న పాత్రలు చేస్తూ వస్తుంది. ఇక తాజాగా రచిత హీరోయిన్ గా మారింది. రాజవేల్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎక్స్ ట్రీమ్. తాజాగా ఈ చిత్రం లాంఛనంగా చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్‌లో ప్రారంభమైంది. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమాలో రచిత పోలీసాఫీసర్ గా కనిపించనుంది.

ఈ సినిమా పోస్టర్ లో అయిలీ సిరీస్ తో బాగా పేరు తెచ్చుకున్న అభి నక్షత్ర ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో రచిత ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## మరోసారి అలాంటి పని చేయను.. విరామంపై స్పందించిన షారుక్ ఖాన్..



నాలుగేళ్ల విరామం తర్వాత గతేడాది సూపర్ హిట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్ . తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండడంపై స్పందించారు. '33 ఏళ్లుగా మిమ్మల్ని అలరిస్తున్నాను. మధ్యలో విరామం తీసుకున్నప్పుడు నా అభిమానులు కొందరు భయాందోళనలకు గురయ్యారు. గతంలో నా సినిమాలు కొన్ని ప్రేక్షకాదరణ పొందలేదు. దీంతో నేను మంచి సినిమాలు ఎంచుకోవడం లేదేమోనని భావించాను. అందుకే విరామం తర్వాత 'పఠాన్', 'జవాన్', 'డంకీ'తో మీ ముందుకొచ్చి వినోదాన్ని పంచాను. ఇకపై ఎప్పుడూ నాలుగేళ్ల విరామం తీసుకోను. రెండు నెలలే తీసుకుంటా.

## రవితేజ సినిమాలో సుధీర్ బాబు కీలక పాత్ర.... క్లారిటీ ఇచ్చిన స్టార్ నటుడు

టాలీవుడ్ హీరో సుధీర్ బాబు సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించిన తన రాబోయే పాన్-ఇండియన్ మూవీ హరోమ్ హర విడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. ఇటీవలి ఆన్‌లైన్ బజ్ ప్రకారం, రవితేజ ప్రధాన పాత్ర పోషిస్తున్న తన రాబోయే చిత్రంలో సుధీర్ బాబును కీలక పాత్ర కోసం ఎంచుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ రూమర్స్ కి సమాధానం ఇస్తూ.... సుధీర్ బాబు తన ఖాతా (గతంలో ట్విటర్)లో వ్యంగ్యంగా "అవునా??" అని పోస్ట్ చేసారు. ఈ పోస్ట్ ఇప్పుడు ఈ పుకార్లు అవాస్తవమని స్పష్టంగా సూచిస్తోంది.



# పచ్చి శనగలతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..

చలికాలంలో శరీరంలో రోగనిరోధక శక్తి కొద్దిగా బలహీనపడుతుంది. అటువంటి పరిస్థితిలో పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఈ సీజన్ లో గ్రీన్ వెజిటేబుల్స్ ను డైట్ లో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో మీ ఆహారంలో పచ్చిపప్పును కూడా చేర్చుకోవాలి. కొంతమంది దీన్ని వేయించి తినడానికి ఇష్టపడతారు. అయితే చాలా మంది సలాడ్ లేదా వెజిటేబుల్ చేసి తినడానికి ఇష్టపడతారు. పచ్చి శనగపప్పులో విటమిన్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది కాకుండా, అనేక వ్యాధులను నివారించడంలో కూడా ఇవి సహాయపడతాయని చెబుతున్నారు. అయితే పచ్చిశనగ పప్పు తినడం వలన మనకు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. మీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే, మీరు ఖచ్చితంగా మీ ఆహారంలో పచ్చి పప్పును చేర్చుకోవచ్చు. పచ్చి పప్పులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. దీన్ని తినడం వల్ల పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. వీటిని తినడం వల్ల మళ్లీ మళ్లీ ఆకలి అనిపించదు. పచ్చి శనగపప్పులో ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయి. ఇది మొక్కల ఆధారిత ప్రోటీన్‌ను అందిస్తుంది. ఇది మన కండరాలను బలపరుస్తుంది. దీనితో పాటు ఇది కండరాల అభివృద్ధికి కూడా సహాయపడుతుంది. మన చర్మం, జుట్టు, కళ్ళకు ప్రోటీన్ చాలా ముఖ్యమైనది. మీ ఆహారంలో



పచ్చి పప్పు తీసుకోవడం వలన మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా పచ్చి పప్పు సహాయపడుతుంది. పచ్చి శనగపప్పులో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. అనీమియా లక్షణాలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇది కాకుండా, విటమిన్-బి9 లేదా ఫోలేట్ గ్రీన్ గ్రామ్‌లో సమృద్ధిగా లభిస్తుంది, ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# వాము ఆకులని ఇలా తింటే ఆ సమస్యలు తగ్గుతాయట!

వాము ఆకులు ప్రతీ ఇళ్లలో చూస్తూనే ఉంటాము. చాలా మంది వీటిని బజ్జిలుగా వేసుకుని తింటారు. దీని ఆకులతో ఎన్నో మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఎందుకంటే, వీటిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరం నుండి రక్తహీనతను తొలగిస్తుంది. ఈ ఆకులు తీసుకోవడం వలన చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ ఆకులను తినడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. ఇది చేయుటకు, మీరు ఈ ఆకులను తేనె మరియు వెనిగర్ తో కలపవచ్చు. కిడ్నీలో రాళ్ల సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను బ్యాలెన్స్ చేస్తాయి. భద్రతను పెంచుతుంది. వాము ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల నోటిలో బ్యాక్టీరియా తగ్గుతుంది. దంత క్షయం, నోటి దుర్వాసన మరియు ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చాలా మంది ఐరన్ లోపంతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఈ ఆకు తింటే రక్తహీనతను దూరం చేస్తుంది. మీరు దీన్ని జ్యూస్‌గా కూడా చేసి



తీసుకుంటే చాలా మంచిది. నెలసరి సమయంలో కడుపులో నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించడంలో వాము ఆకులు సహాయం చేస్తాయి. వీటిని తింటే పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి తగ్గుతుంది. వాము ఆకులను తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. దీనిలో యాసిడ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇది ఎసిడిటీ, గుండెల్లో మంటని తగ్గిస్తుంది.

# మీ పిల్లలకు ఫుడ్ ఎలర్జీ ఉందా.. అయితే జాగ్రత్త ఈ వ్యాధి రావచ్చు !




ఆహార అలెర్జీ లక్షణాలు సాధారణంగా పిల్లలలో ఎక్కువగా కనిపిస్తాయి. అవి ఏ వయసులోనైనా కనిపిస్తాయి. కొన్నిసార్లు మీరు ఏ సమస్య లేకుండా చాలా సంవత్సరాలుగా తింటున్న వస్తువులు కూడా అప్పుడప్పుడు పడకుండా అలెర్జీ రావచ్చు. కొంతమందికి డ్రై ఫ్రూట్స్, మరికొందరికి పాల ఉత్పత్తులు తినడం వలన సమస్యలు కలుగుతాయి. చాలా మందికి చర్మ సమస్యలు మొదలవుతుంది. మొటిమల సమస్య మాత్రమే కాదు, కడుపు సంబంధిత సమస్యలు కూడా మొదలవుతాయి. ఈ పరిస్థితిని ఫుడ్ అలర్జీ అంటారు. అయితే బాల్యంలో ఫుడ్ అలర్జీ వల్ల ఆస్తమా రావడమే కాకుండా ఊపిరితిత్తుల పనితీరు పై కూడా ప్రభావం చూపుతుందని తాజా పరిశోధనలో వెల్లడైంది. మర్డోక్ చిల్డ్రన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన పరిశోధకులు చిన్న వయస్సులోనే ఫుడ్ అలర్జీకి గురయ్యేవారిలో ఆస్తమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తించారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆహార అలెర్జీ అనేది మన రోగనిరోధక వ్యవస్థ ప్రతిచర్య. ఇది ఏదైనా పడని ఆహారాన్ని తిన్న తర్వాత మొదలవుతుంది. ఎలర్జీకి కారణమయ్యే ఆహారాన్ని చిన్న మొత్తంలో తినడం ద్వారా కూడా, లక్షణాలు వెంటనే కనిపించడం ప్రారంభిస్తాయి. ఈ పరిశోధనలో 6 సంవత్సరాల వయస్సు గల 13.7 శాతం మంది పిల్లల్లో ఆస్తమా కనుగొన్నారు. పరిశోధన ప్రకారం, ఆహార ఎలర్జీలు లేని పిల్లలతో పోలిస్తే పరిశోధనలో చేర్చబడిన పిల్లల్లో ఉబ్బసం వచ్చే ప్రమాదం దాదాపు 4 రెట్లు ఎక్కువ. దీనితో పాటు బాల్యంలో ఆహార ఎలర్జీల కారణం.

# బనానా టీని తాగడం వల్ల ఈ సమస్యలు దూరమవుతాయి!



రోజూ టీ, కాఫీ తాగడం వల్ల కడుపు ఉబ్బరం సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దీనికి బదులు అరటిపండు టీ తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఈ టీ చాలా రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా చేయాలో ఇక్కడ తెలుసుకుందాం. ముందుగా ఒక గిన్నెలో నీళ్లు పోసి బాగా మరిగించాలి. ఒక అరటిపండు తీసుకొని దానిని కత్తిరించి.. వేడినీటిలో వేసుకోండి. స్టవ్ ను సిమ్‌లో పెట్టి పదిహేను నిమిషాలు బాగా ఉడికించాలి. ఆ తర్వాత వడకట్టి దానిలో దాల్చిన చెక్క పొడి, తేనెను కూడా బాగా కలపాలి. అంతే అరటి పండు టీ రెడీ. దీని టీతాగడం వలన మనకి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అరటి పండు టీ తాగడం వల్ల షుగర్ సమస్యలు తగ్గుతాయి. ఎందుకంటే, అరటి పండు టీలో ట్రిప్టోఫాన్, సెరోటోనిన్, డోపమైన్ ఉన్నాయి, ఇవి కండరాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. అలాగే ఆందోళన, ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ టీ తాగడం వలన నిద్రలేమి సమస్య నుంచి బయట పడవచ్చు. అంతే కాకుండా, మీ శరీరంలోని కొవ్వు కరుగుతుంది. మీ భద్రత కూడా పెరుగుతుంది. ఈ టీ తాగడం వల్ల మీ గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ టీని ప్రతి రోజూ తాగాల్లి, అనారోగ్య సమస్యల రాకుండా ఉంటాయని చెబుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**